# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి


కాకినాడ | సంపుటి:01 | సంచిక:53 | మంగళవారం | మార్చి 04, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# మురళీ మీకు మొక్కినా తప్పులేదను కుంటా..!

-మీ చిత్ర విచిత్రాలు చూస్తుంటే విస్తుపోతుంది ఈ సమాజం..
-ప్లానింగ్ సెక్రటరి ప్లాన్ పక్కా గా చేస్తారంట ..
-సితార థియేటర్లో కంటే మీ చిత్రాలు బాగున్నాయే ..
-అవి కల్పితాలు... ఇవి యాదార్ధాలు ..
-తూకం బట్టి తీర్పులు ఉంటాయ...?
-ఆ కన్నాలు ఎందుకు అలా వేశారు..
-ఈ కన్నాలెందుకు ఇలా వేశారు..
-కన్నానికో లెక్క...సున్నానికో లెక్క..
-సిటీ ప్లానరా...ఏమిటీ సిల్లి పనులు
-నీ వరాలలో ఉన్న మాయే వేరయా..
-షెడ్ వేసి నప్పుడు కళ్లు లేవు... కథనాలను చూసి కళ్ళు తెరుచుకున్నాయి..
-కాసులకోసం కట్టడాలు వెనుక ఉండి ..ఇప్పుడు...?
-మీ కక్కుర్తి కోసం ఇంకెన్ని కొంపలు కూలుస్తారు..
-పేద ప్రజల కష్టాలంటే ఇంత చిన్న చూపా..
-మీకు మీ సిబ్బందికి ప్రత్యేక రాజ్యాంగం ఉందా..
-ఎందుకయ్యా మీ పనితీరు ఇలా..
-మీ అవినీతి పాపాలకు ఫుల్ స్టాఫ్ పడదా..
-ఇంకేంత మందిని పొట్టన పెట్టుకుంటారు..
-సుజనా గారు ఈ చిత్రాలు మీకు కనిపించవా..
-పేదోడికే ఇవన్నీ ...పెద్ద భవనాలకు పట్టింపు ఉండదు..
-ఈ అనూహ్య మలుపులేమిటో..
-కాలం సమాధానం చెప్పక పోతుందా..


(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)


"చట్టానికి కళ్ళు లేవు తమ్ముడున్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడువా దమాడి గెలిచిందే వేదమటబుజువయ్యిందే ఇక్కడ సత్యమటపిల్లి ఎలుకల నడుమ ఎందుకు సాక్ష్యంఎలుకే పిల్లిని తిందని పెద్దల వాదం..గుడిసెలోన దొరికిందా సానిదటమేడలోని ఆట నాగరీక మటకూడులేక ఒప్పుకుంటే నేరమటతప్పుతాగి విప్పుకుంటే నాట్యమట..అది నాట్యమటఒకరు ఎంచుకున్న దారి పెడదారిమా ర్గాలే వేరుగాని గమ్యం ఒకటేమార్గాలే వేరుగాని గమ్యం ఒకటేఎ వరు గెలిచినా గాని గెలుపు తల్లిదే..గెలుపు తల్లిదేఇక్కడున్నదొ క్కటే కొట్టి బ్రతకడందొంగ దొరై తిరగడంచట్టానికి కళ్ళు లేవు తమ్ముడున్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడు"అని ఓ సినిమా లో పాడిన అద్భుత మైన పాట ...అది పాట అని పాటగానే చూస్తే పాడయ్యి పోవడం ఖాయం అన్నది నేటి పరిస్థితి చూసి అర్థం తెలుసుకోవాల్సి వస్తోంది. ఇలా ఎందుకు అనాల్సి వస్తుంది అంటే ఈ అవినీతి అధికారుల దానదాహానికి కులుతున్న నిర్మాణాల కంటే కృంగిపోతున్న కుటుంబాల కథలు వ్యతలుగా వినిపి స్తున్నాయి. ప్రజల కష్ట నష్టాలకు కొంత బాధ్యత గా వ్యవహరించి అనుకూలంగా లేక పోయిన ఫర్వాలేదు గాని ఉన్నవాడి ని పట్టుకుని ఊడిగం చేస్తూ లేని వాడిని నానా యాతన పెట్టడం చూస్తుంటే ఇది ప్రజాస్వామ్య మేనా అని అనుమానం కలుగుతోంది.


మిగతా 2లో




# తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

-ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
-రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
-ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్ధ్యం
-వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# మహా కుంభమేళాకు ధీటుగా 2027 గోదావరి పుష్కరాలు

## -అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటన



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- మహాకుంభ మేళాకు ధీటుగా గోదావరి పుష్కరాలను 2027 జులై 23 నుండి ఆగస్టు మూడోతేదీవరకూ జరపనున్నామని, ముఖ్యమంత్రి ఆశయం కూడా అదేనని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు ఆదిరెడ్డివాసు, ముప్పిడి వెంకటేశ్వరరావు, వేగుళ్ల జోగేశ్వర రావు, బొలిశెట్టి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే సమయంలో మంత్రి ప్రకటన చేశారు. పుష్కరాల కోసం ఇప్పటి నుండే శాఖల మధ్య సమన్వయంతో ముందుకెళతామని పేర్కొన్నారు. 12 రోజులుపాటు జరిగే పుష్కరాల్లో స్నానం ఆచరిస్తే 12 సంవత్సరాలు పాటు 12 నదుల్లో స్నానం చేసిన పుణ్యం దక్కుతుందనేది నమ్మకమని మంత్రి తెలిపారు. దేశంలో గంగానది తరువాత అంత ప్రాసశ్త్యం ఉన్న నది గోదావరని పేర్కొన్నారు. రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇటీవల రాజమండ్రిలో పుష్కరాల సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు. 2003, 2015లోనూ గోదావరి పుష్కరాలు చంద్రబాబునాయుడు ఆధ్వర్యానే జరిగాయని చెప్పారు.


మిగతా 2లో


# సంగీత స్వరాలంటే బడ్డీ కొట్టులో సరుకు లనుకొంటివా..



-నీ పాటే పంచామృతమయితే ..
-ఈ పాడు పనులు ఏల చేసితివి..
-ఓ చెలి చెల్లి ముసుగులో చేసినా.... తెలియవా..
-మన బాగోతం అందరికి తెలిసినా..
-ఎదుటి వారి బాగోతాలు కావాలా..
-పావలా కోసం ఎన్ని పుల్లలు పుట్టిస్తావే..
-పాట పాడితేనే పలుకుల వస్తాయా..
-సంగీతం అంటే ఏమిటో సరిగా తెలుసునా..
-రూపాయి కోసం రూపం మార్చితే సరిపోతుందా..
-ఏన్ని రూపాలు మార్చిన అసలు రూపం బైట పడుతుంది గా..
-తమరే స్వరగానార్చన చేసేది మరి...?
-తమరు చెబితినే స్వరాలు తెలుస్తాయి..
-ఓనమాలు రాకపోయినా ఒట్టి మాటలు లేేల..
-అనులోమ విలోమాలు తెలియక పోయిన అప్రచ్చపు మాటలు కూడానా...
-వారిని అడిగితే ఏమి తెలుస్తుంది..
కారులో షికారు కెళ్తే అన్నీ తెలిసాయి గా ..
-కూసేది ,చేసేది పాడు పనులు..పలుకులు మాత్రం ఎంత పద్దతి గానో..
-ఎందుకే చెలీ ఈ పాపపు పనులు.. ఇంకెంత మందిని పొట్టన పెట్టుకుంటావే..
-ఓ పాపిష్టి నీ పాపం పండక పొదను కుంటున్నావా..
-ఓ కాలమా నీ మౌనం వెనక...?
-ఏమిటీ పోగాలం.. ఎందుకింత పాప కాలం...


పూర్తి వివరాలు వచ్చే సంచికలో.. (జాస్తి కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి, క్రైం)






# యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా!

-ఓ రామచంద్రయ్య పేదవారి బియ్యాన్ని వదిలేయవయ్యా
-లింగపాలెం మండలం నాదే అంటున్న తంబి
-మనల్ని ఎవరు ఏం చేయలేరంటున్నా సంబరాల రాంబాబు
-లా అండ్ ఆర్డర్ పోలీస్ ఏం చేస్తున్నట్లు?
-విజి... లెన్స్ ఉందా?
-డీఎస్ఓ కు బాగా ముడుతుందా?
-సివిల్ సప్లై డిటి అసలు ఉన్నారా?


(మత్తే బాబి స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాభూమి ఏలూరు )


చింతలపూడి నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నదని అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చింతల పూడి నియోజకవర్గ కేంద్రంగా మండలంలోని లింగపాలెం ధర్మాజీగూడెం, సింగగూడెం, మల్లేశ్వరం, కొత్తపల్లి,చిన్నంపేట,రంగాపురం, శంకుచక్రపురం,రాజు పోతేపల్లి, అల్లంచర్ల, కె.ఎస్ రామవరం,పాటు మరికొన్ని గ్రామాల్లో బియ్యం నిల్వ కేంద్రాలను పెట్టుకొని ఆటోలు, మినీ వ్యాన్‌లు,


మిగతా 2లో

ప్రజాభూమి

## దృష్టిలోపం ఉన్నా న్యాయవిభాగంలో ఉద్యోగాలకు అర్హులే

న్యూఢిల్లీ : చారిత్రాత్మక తీర్పు వెల్లడిలో భాగంగా దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు న్యాయవిభాగంలో ఉద్యోగ అవకాశాలను తిరస్కరించలేమని సుప్రీంకోర్టు సోమవారం పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో న్యాయవిభాగాల్లో దృష్టిలోపం ఉన్న అభ్యర్థులకు రిజర్వేషన్ మంజూరు చేయకపోవడాన్ని సుమోటోగా స్వీకరించిన కేసుతో పాటు ఆరు పిటిషన్లపై గతేడాది డిసెంబర్3న జడ్జీలు జె.బి.పార్థివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది.న్యాయ విభాగం నియామకాలలో విభిన్నప్రతిభావంతులు ఎటువంటి వివక్షను ఎదుర్కోకూడదని, కటాఫ్ లేదా విధానపరమైన అడ్డంకులను తొలగించి సమానత్వాన్ని కల్పించేందుకు రాష్ట్రం నిశ్చయాత్మక చర్యను చేపట్టాలని జడ్జి ఆర్. మహదేవన్ పేర్కొన్నారు. కేవలం వైకల్యం కారణంగా ఏ అభ్యర్థినీ పరిగణనలోకి తీసుకోకుండా ఉండకూడదని తీర్పు పేర్కొంది.మధ్యప్రదేశ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (రిక్రూట్‌మెంట్ మరియు సర్వీస్ షరతులు) రూల్స్ 1994లోని కొన్ని నియమాలను కూడా సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. దృష్టిలోపం ఉన్న, తక్కువ దృష్టి ఉన్న అభ్యర్థులను న్యాయసేవల్లోకి ప్రవేశించకుండా నిషేధించాయి.

# మురళీ మీకు మొక్కినా తప్పులేదను కుంటా...

మొదటిపేజీ తరువాయి

ఇదంతా ఏమిటయ్యా అంటే పేద ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం ఉందని పదే పదే ప్రచారం కల్పిస్తున్న ఈ ప్రభుత్వంలో ఇన్ని కుట్రలు జరుగుతున్నా కఠినమైన చర్యలు తీసుకోకపోవడం అచ్చర్యం వేస్తోంది. రాష్ట్ర రాజధాని నగరంలో నే కార్పొరేషన్ అధికారుల కక్కుర్తి తో కొన్ని కుటుంబాలు కళకళ లాడుతుంటే కొన్ని కుటుంబాలు కలావిహీనంగా తయారుకావడం అత్యంత బాధాకరం. బెజవాడ కార్పొరేషన్ పరిధిలోని భవానిపురం డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారి చేస్తున్న చిత్ర విచిత్రాలు చూస్తే చట్టం అనేది ఇతని చుట్టమై ఇతను ఇక్కడేమైన శాసన కర్తనా అన్న మీమాంసకు పరిస్థితి ఏర్పడింది. ఇక్కడి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళీ గౌడ్ చేష్టలు చూస్తే సమాజం సిగ్గుపడుతొంది.బాధ్యత గల అధికారి తప్పును తప్పుగా ఒప్పుగా కాకుండా తనకు అనుకూలంగా ఉంటే ఏ నిర్మాణం అయిన కట్టుకోవచ్చు.. లేదంటే కథనాలు వచ్చాయని కహానీ మాటలు చెప్పి కట్టడాలు కూల్చడం చూస్తుంటే కడుపు తరుక్కు పోతుంది. ఈయన ప్రజా శ్రేయస్సు కోసం పదవి లో ఉన్నాడా లేక ఆయన అనుకున్నట్లు పదవి లో ఉన్నాడా అన్నది అర్థం కాని పరిస్థితి. భవానిపురం సితార థియేటర్ ప్రక్కన దాదాపుగా 500 గజాల స్థలంలో ఓ షెడ్ నిర్మాణం చేపట్టారు. అది అక్రమమా సక్రమమా అని పలు కథనాలను ప్రజాభూమి ప్రచురించి తరువాత షెడ్ నిర్మాణ దారున్ని హెచ్చరించటం మొదలు పెట్టారు ఈ అధికార వ్యవస్థ షెడ్ పూర్తి అయింది.. నిర్మాణ దారున్ని షెడ్ వేసుకోమని సంబంధిత అధికారులే చెప్పినట్లు పుకార్లు షికార్లు చేసాయి.కానీ చివరికి ఎక్కడ బెడిసికొట్టిందో తెలియదు కానీ షెడ్ నిర్మాణం ఇప్పుడు తీసివేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది షెడ్ అమర్చిన రేకులను తొలసగించడం జరిగింది. అయితే ఇక్కడ షెడ్ నిర్వాహకుడు ఈ అధికారుల ఆవినీతి కి బయపడ్డాడా..లేక అధికారులే ఆక్రమమని తొలగిస్తున్నారా అన్నది అగమ్యగోచరంగా ఉంది. ఆ నిర్మాణం అడ్డగోలుగా నిర్మించి ఉంటే చర్యలు తీసుకోవడం చాలా మంచిదే కానీ అలానే ఆ డివిజన్ లో బోలెడు అక్రమ నిర్మాణాలు జరుగుతూ ఉన్నాయి. దర్గా భూముల్లో దర్జాగా షెడ్ నిర్మాణాలు జరుగుతున్న వాటిని ఆపడం కాదు..నోటీసు ఇచ్చిన దాఖలాలు లేవు.అలాంటప్పుడు ఈ ఒక్క షెడ్ ను తొలగించి ఏదో చేసినట్లుగా చెప్పుకోవడం కూడ పెద్ద పొరపాటు అవుతుందని అనుకుంటున్నారు అక్కడి ప్రజలు. ఇక ఇన్ని రకాలుగా అవినీతి ఆరోపణలు వస్తూ అక్రమ కట్టడాలు నిర్మాణం జరుగుతున్న సిటీ ప్లానర్ స్పందించక ఏసీపీ,డీసీపీ లు ఉన్నారని ఉత్తుత్తి మాటలు చెబుతూ అవినీతి పరోక్షంగా పెంచిపోషించడమేనేది కూడా కార్పొరేషన్ ప్రజలు చేసుకున్న కర్మ గా భావిస్తున్నారు. ఇక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి పై పలు రకాల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ నియోజకవర్గ పరిధిలో ఇన్ని విమర్శలు వచ్చిపడుతున్నా వాటిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో అని కూటమి ప్రభుత్వం పై ప్రజలు తమ అసహాయతను వ్యక్తపరుస్తున్నారు.

# యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా!

మొదటిపేజీ తరువాయి

బొలెరో వాహనాల్లో నింపి,చత్తిస్ గడ్ మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారులు లక్షల్లో అక్రమార్జన చేస్తున్నారు.అక్రమ బియ్యం వ్యాపారంపై గతంలో అధికారులు అరకొర కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారు, అధికారులుకు ఎందుచేత పట్టించుకోవడం లేదనే ఆ పెరుమళ్ళకి తెలియాలి రేషన్ బియ్యం అక్రమ దందాపై పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. తొలుత రూ.2కిలో బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత కరోనా కష్టకాలం నుంచి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి.

సివిల్ సప్లై శాఖలో అవినీతి అధికారులు వల్లనే రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నట్లు వినికిడి రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో ఈ పాస్, బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోయింది. దందాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మొక్కు బడి దాడులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బియ్యం వ్యాన్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రూ.10కు కొని... రూ.27కు అమ్మి..రేషన్ బియ్యం దందాలో లబ్ధిదారుల నుంచే ప్రాథమికంగా తప్పుడు మార్గం ప్రారంభమవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సన్నబియ్యం తినడానికి అలవాటు పడ్డ రేషన్‌కార్డుదారులు తమకు వస్తున్న దొడ్డు బియ్యాన్ని ఇతరులకు విక్రయిస్తున్నారు. దళారులు ప్రతి ఇంటికీ తిరిగి రూ.10కి కొనుగోలు చేసి రూ.27కి వెల్గటూర్, కల్లెడ, మహారాష్ట్రలోని సిరొంచ, తదితర ప్రాంతాలకు రాత్రి పూట రవాణా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల ఎదుట లబ్ధిదారుల నుంచి నేరుగా కొనుగోలు చేసి తరలిస్తున్నారంటే ఈ దందా ఎలా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి నెలా రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడం ప్రారంభమైనప్పటి నుంచి దందా మొదలవుతున్నది. సంబంధిత సివిల్ సప్లై, లా అండ్ ఆర్డర్, విజిలెన్స్, రెవెన్యూ అధికారులు ఈ బియ్యం దందాపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చింతలపూడి నియోజకవర్గం వాసులు కోరుతున్నారు.

# మహా కుంభమేళాకు ధీటుగా — 2027 గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

తూర్పుగోదావరిలో 3625 మీటర్ల పొడవున 145 ఘాట్లను గుర్తించినట్లు చెపేశ్వరు. పశ్చిమగోదావరి జిల్లాలో 2452 మీటర్ల పొడవున 98 ఘాట్లను గుర్తించామని వివరించారు.

వాటి నిర్మాణం నీటి నిర్వహణ జలవనరులశాఖ చూస్తుందని, ఇతర అంశాలన్నీ పంచాయతీరాజ్‌శాఖ చూస్తుందని అన్నారు. అలాగే హోమ్, ఎండోమెంట్, పురపాలకశాఖ, ఆర్అండ్‌బి, ఫిషరీస్, పౌరసరఫరాలు, పర్యాటకశాఖలు కూడా పాలు పంచుకుంటాయని పేర్కొన్నారు.

రాజమండ్రిలో 1.2 కిలోమీటర్ల పొడవున్న కోటి లింగాల రేవుఘాట్లో శాశ్వత ప్రాతిపదికన పనులు చేయాలని ఆదిరెడ్డి వాసు కోరారు. పుష్కరాలను రాజమండ్రికే కాకుండా కోనసీమ ప్రాంతంలోని గోదావరి పాయలకూ విస్తరిస్తే తాకిడిని తగ్గించవచ్చని అన్నారు. కొవ్వూరు గోస్పాద క్షేత్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు కోరారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పుష్కరాలకు వెళ్లే దారులన్నీ ఇప్పటి నుండే బాగు చేయాలని కోరారు.

నిడదవోలు, రాజమండ్రి రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చేయాలని కోరారు.

# తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్...పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. లక్ష్యానికి తొలి అడుగు ఇది : స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలిఅడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి.' అని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నో వనరులు...వినియోగించుకోండి : విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయని చెప్పారు. ప్రాజెక్టుతో ఎన్నో లాభాలురూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206



టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుచిం 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తంమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ :2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారతదేశం, యుకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9 GW సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్వహిస్తూ రూ.1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 GWకి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది. రాక్‌మాన్ ఇండస్ట్రీస్ :1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ అల్యూమినియం డై-కాస్టింగ్ భాగాలు, అధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారీదారు. లుధియానా, హరిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడోదర, తిరుపతి ప్లాంట్లతో రూ.2,390 కోట్ల వార్షిక ఆదాయం కలిగి ఉంది. ఏరోస్పేస్, హై-ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లోకి ప్రవేశించింది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

ఢిల్లీ:కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నా రని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధి లోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు.

గోదావరి నదిలో తెలంగాణకు సంబం ధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమ తులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్స్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాల మూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టు లకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణా లు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్య మంత్రి అభ్యర్థించారు.

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీకి ఈనెల 17 వరకు రిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



టిడిపి కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం విజయవాడ సబ్‌జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండ్‌ను కోర్టు ఈ నెల 17 వరకు పొడిగించింది. ఈ కేసులో సీఐడీ పోలీసులు పీటీ వారెంటును దాఖలు చేశారు. ఇదే కేసులో జైలు నుంచి వంశీని వర్చువల్‌గా కోర్టులో ప్రవేశపెట్టారు. ఆయన గత నెల 11వ తేదీన హైదరాబాద్‌లో అరెస్టు అయ్యారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ఏ71 గా ఉన్న విషయం తెలిసిందే.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రజలలో అవగాహన

ప్రజాభూమి పలాస:

వజ్రపు కొత్తూరు మండలం మహాదేవ పురం గ్రామంలో రైతులచే పకృతి వ్యవసాయం చేయిస్తూ అదే రైతు దగ్గర నుండి కాయగూరలు ఆకుకూరలు సేకరించి వజ్రపు కొత్తూరు మండలం లో పీహెచ్ సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేసి కూరగాయలు అమ్మకం జరపడం జరిగింది ప్రకృతిలో లభించే సహజ వనరుల తో





పంటలు పండించడం ఆరోగ్యానికి ఎంతో మేలు అని తెలియజేయడం ఈ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం మరియు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు ఐ సి ఆర్ పి జి . సర స్వతి, ఎం. పుష్ప లత తెలియజేశారు.

అక్టోబర్,



# ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోండి

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం శాఖధిపతులు మరియు సచివాలయ సిబ్బందితో టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సానిటేషన్, ప్లానింగ్, ఎమినిటీ సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని, ఎమినిటీస్ అందరూ సకాలంలో పన్నులు వసూలు చేయాలని, ఒక సచివాలయం పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే స్పందించి పరిష్కరించాలని, అధికారులు ఎప్పుడు వారిని పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని, అన్నారు. ఫీల్డ్ లెవెల్ లో ఉన్న ప్రతి చిన్న సమస్యను క్షుణ్ణంగా గమనించి అధికారులకు తెలియజేసి తగిన చర్యలు పరిష్కారాన్ని అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు.

# బాల్య వివాహాలు లేని "అనంత"గా మార్చాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పిలుపు



ప్రజాభూమి, అనంతపురము

బాల్య వివాహాలు లేని అనంతను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని అనంత అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చట్టం అతిక్రమిస్తే రెండు సంవత్సరాల జైలు, ఒక లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించబడతాయన్నారు. బాల్య వివాహాలు ప్రగతి మనుగడకు గొడ్డలి పెట్టు అని అన్నారు. బాల్య వివాహాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం బాల్య వివాహ నిరోధక అధికారులు అనే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలని అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన పోస్టర్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.

### జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్ల ఆవిష్కరణ

అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 1 నుంచి 31వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించాలని, పశువులకు సకాలంలో టీకాలు చేయిద్దామని, వ్యాధులను నిర్మూలిద్దామని, ఆర్థిక ప్రగతిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ లకు ఘన సన్మానం

ప్రజాభూమి,హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ లను సోమవారం వాల్మీకి కళ్యాణమండపం నిర్మాణ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాల మేరకు లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం పట్ల లేపాక్షి ఆలయ ట్రస్ట్ చైర్మన్ రమానందన్ ను అభినందించారు. అదేవిధంగా హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ను సైతం అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం వెంకటరమణ, ఆధ్వర్యంలో వాల్మీకి చైర్మన్ రమేష్ కుమార్ సారధ్యంలో హిందూపురంలో వాల్మీకి సంఘానికి సంబంధించి అభివృద్ధికి మరింత పాటుపడాలని మీరు త్వరలో మా కళ్యాణ మండపానికి రావాలని వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి నరసింహప్ప, కోశాధికారి ఆకుల సూరి, కార్య నిర్వాహక కార్యదర్శి లోకేష్, ఉపాధ్యక్షులు టింబర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు వైద్య కళాశాలకు వన్నెతెచ్చినహిమబిందు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం పాకాల వారి పల్లికి చెందిన గుడి హిమబిందు కర్నూలు వైద్య కళాశాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి ఎండి పట్టా పుచ్చుకొని కర్నూలు వైద్య కళాశాలకు వన్నె తెచ్చారు. పాకాల వారి పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుడి చెంగల్ రాయలు, మహేశ్వరి దంపతుల కుమార్తె గుడి హిమబిందు కర్నూలు వైద్య కళాశాలలో పాతాలజీ విభాగంలో థియరీ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన గుడి హిమబిందు ఎం.డి కళాశాలకు వన్నె తేవడంతో ఆ కళాశాల అధ్యాపక బృందం ఆమెను అభినందించారు. హిమ బిందు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతాభినందులను తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సాంస్కృతిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాం.

## ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా కరెంటుకు ఆహ్వానము

## ఏపీ ఎన్జీవో సంఘం మహిళా విభాగం చైర్పర్సన్ బి సుజాత వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ బి సుజాత పేర్కొన్నారు. గౌరవ జిల్లా కలెక్టర్ వారిచే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరింప చేయడం జరిగినది మరియు 5వ తారీఖున జరిగే ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ ని ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటల నుండి స్థానిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్, కాకినాడ నందు జరిగే క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు మరియు కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ కోశాధికారి వై పద్మ మీనాక్షి , సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు రాష్ట్ర మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు వి. జయలక్ష్మి కన్వీనర్ దేవి మరియు కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు కార్యదర్శి వై రామకృష్ణ మరియు మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొని యున్నారు

# శాసనమండలిలో ఖాళీ అవుతున్న రెండు యాదవ స్థానాలు యాదవులకే ఇవ్వాలి

## - అఖిల భారత యాదవ మహాసభ జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో ప్రస్తుతం ఖాళీ అవుతున్న 5 స్థానాలలో రెండు స్థానాలు (యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి) యాదవులు ప్రాతినిధ్యం వహిస్తున్నవని, ఆ స్థానాలు తిరిగి యాదవులకే కేటాయించాలని సోమవారం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏలూరు రోడ్ లోని సీతారాంపురం లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ, విజయవాడ నగర నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అత్యధిక శాతం యాదవులు మద్దతు తెలపడం ఒక ముఖ్య కారణం కాగా, ఆది నుండి బీసీ లలో అత్యదిక జనాభా కలిగిన యాదవులు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న విషయం పార్టీ నాయకత్వము గుర్తు పెట్టుకోవాలని పెద్దిబోయిన కోరారు. టిడిపి పార్టీకి తమ యాదవ సంఘీయులు అందించిన సేవలు, అందిస్తున్న కొత్త పాత యాదవ నాయకులు ఏంతో మంది శాసనమండలి స్థానం పై ఆశాభావంతో ఉన్నారన్నారు.దామాషా ప్రకారం చట్ట సభల్లో సీట్లు ఎలాగో ఇవ్వడం లేదు, ఖాళీ అవుతున్న మా స్థానాలనే పార్టీలో క్రియాశీలకంగా ఉన్న, పార్టీ విజయానికి సహకరించిన టిడిపి యాదవ నేతలకు కేటాయించాలని తమ డిమాండ్ సమంజసమని పెద్దిబోయిన పేర్కొన్నారు. అంతే కాక ప్రత్యేకంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఆప్పటి శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు ఆకస్మిక మరణం తర్వాత జిల్లాలో ఇంకో యాదవునికి అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం మీద ఖచ్చితంగా ఉందన్నారు..కానీ అప్పుడు అలా జరగలేదన్నారు. కనీసం ఇప్పుడైనా భర్తీ చేయాలనుకుంటున్న 5 ఎమ్మెల్సీ స్థానాలలో యాదవ్ జాతి నుంచి ఉన్న టిడిపి నేతలకు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా నామినేటెడ్ పదవులను ఇచ్చి పార్టీ లో కష్టపడ్డ యాదవులకు న్యాయం చేయవలసినదిగా ,యాదవులకు సముచిత స్థానం కల్పించాలని,యాదవ కార్పోరేషన్ కి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని, రాజధాని ప్రాంతంలో "యాదవ భవన్" నిర్మాణానికి స్థలం కేటాయించాలని సంఘాలకు అతీతంగా తెలుగు దేశం అధిష్టానాన్ని ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు చెవుల ఆంజనేయులు యాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బట్ట సాంబశివ రావు యాదవ్, దాసరి రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ రైతు ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి-ధనవంతుల సేవలో ప్రభుత్వాలు....

## -హంద్రీనీవా పూర్తి చేస్తే సాగులోకి 6 వేల ఎకరాలు

## - రైతు సదస్సులో ఏపీ రైతు సంఘాల కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఉత్తరాంధ్ర రైతులు తమ డిమాండ్లను పరిష్కరించుకోవడానికి దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున రైతులు చేపట్టిన ఉద్యమ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న రైతులు తమ డిమాండ్ల సాధన కోసం అలుపెరగని పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు పేర్కొన్నారు. అఖిల భారత రైతు, వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని కంచి కామాక్షి కళ్యాణ మండపంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వడ్డే శోభనాద్రీశ్వర రావు తో పాటు, ఈ ఐ కే కే ఎం ఎస్ రైతు సంఘం కార్యదర్శి శంకర్ ఘోష్, చైతన్య గంగిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రైతులు సమస్యలను పరిష్కరించుకోవడానికి కోసం చేపట్టిన ఢిల్లీ రైతు ఉద్యమంలో 700 మంది చనిపోయినప్పటికీ ఉద్యమాన్ని ఆపకుండా తమ డిమాండ్లను సాధించుకున్నారని, అక్కడి రైతులు చేసిన ఉద్యమాన్ని ప్రతి రైతు సంఘం స్ఫూర్తిగా తీసుకుని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధనవంతుల సేవలో మునిగి తేలుతూ ఉందన్నారు. వారికోసం రూ.రెండు లక్షల కోట్లు ఖర్చు చేసి బుల్లెట్ రైళ్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. చట్టాలను సైతం వారికి చుట్టాలుగా మార్చి వారికి అనుకూలంగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే రైతుల కోసం, వారి సంక్షేమం కోసం ఒక ప్రాజెక్టు నిర్మాణానికి వందల కోట్లు కూడా ఖర్చు చేయని దుస్థితి నేడు ఉందన్నారు. హక్కుల కోసం ఉద్యమిస్తే అక్రమ కేసులు పెట్టి మరి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఉద్యమాల విషయం ముందే తెలిస్తే నిర్బంధాలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు లైనింగ్ పనులు చేయడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. హంద్రీనీవాను సమగ్రంగా పూర్తి చేస్తే, సుమారు 40 టిఎంసిల నీరు అంది అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ నీటిని అన్ని చెరువులకు అందిస్తే సుమారు 6 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని తెలిసినప్పటికీ పాలకులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎంఎస్ స్వామినాథ సిఫార్సు మేరకు రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ప్రతిపాదించినప్పటికీ ఈ విషయంలో ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, కనీసం వెచ్చించిన పెట్టుబడి సైతం రాక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కళ్ళుండి లేనట్టుగా ఈ ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించు విషయంలో వ్యతిరేకించిన టిడిపి, అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ బోర్లకు మీటర్లను బిగించడానికి సిద్ధమయిందన్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగిస్తే విద్యుత్ చార్జీలు చెల్లించ లేక వ్యవసాయాన్ని వదులుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వ్యవసాయం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏఐకేఎస్ సలహాదారులు అమర్నాథ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో 65 శాతం మంది జీవనోపాధి పొందుతున్న ఏకైక రంగం వ్యవసాయ రంగం అన్నారు. ఇలాంటి రంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదన్నారు. పేద రైతులు, వ్యవసాయ కూలీలు వ్యవసాయ సంక్షోభానికి పెద్ద ఎత్తున బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది రైతులు చేసిన అప్పులకు వారి భూములను అమ్ముకుని ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళుతున్నారన్నారు. వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం రాయలసీమ వ్యాప్తంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించడంతో పాటు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. అదే విధంగా రైతులు వ్యవసాయం కోసం చేసిన రుణాలన్నింటిని మాఫీ చేసి రుణ విముక్తులను చేయడంతో పాటు సంవత్సరం పొడవునా రైతులకు పనులు కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సదస్సు నుంచి పెద్ద ఎత్తున రైతు సంఘం నాయకులు, రైతులు తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ఆందోళన చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిని తహసిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి,ని, యుక్తిని చాటిచెప్పేలా మహిళా దినోత్సవ వేడుకలు

## - సరైన కార్యాచరణతో ప్రత్యేక కార్యక్రమాలకు సిద్ధంకండి

## - సమన్వయ శాఖల అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల సన్నద్ధతపై చర్చించేందుకు కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళామణులు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించేందుకు.. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సమగ్రాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు గ్రామీణాభివృద్ధిబీ పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయం.. ఇలా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల వారీగా మహిళా కేంద్రీకృత కార్యక్రమాల నిర్వహణకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాల చేయూతతో పారిశ్రామికవేత్తలుగా రాణిస్తున్న మహిళామణులతో స్ఫూర్తిదాయక ప్రసంగా లు ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న స్వయం సహాయక సంఘాలు, వాటి సభ్యులను గుర్తించాలన్నారు. పీఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ), పీఎం విశ్వకర్మ యోజన వంటి ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాల ద్వారా రుణాల మంజూరు పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు బ్యాంకు లింకేజీ రుణాలు, ఉన్నతి (పీఎం అజయ్), లఖ్పతి దీదీ తదితర కార్యక్రమాలకు సంబంధించి ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమాలకూ ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే గ్రౌండింగ్ అయిన యూనిట్లు ఆర్థికంగా ప్రగతి పథంలో పయనించేందుకు చేయిపట్టి నడిపించేలా సరైన మార్గనిర్దేశనం అవసరమన్నారు. మహిళల భద్రత కూడా అత్యంత ప్రాధాన్య అంశం కాబట్టి.. ఆ దిశగా వినూత్న ఆలోచనలతో కార్యక్రమాల అమలుకు చొరవతీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. స్వీయ రక్షణపై మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాలపైనా దృష్టిసారించాలని ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, ఎల్డీఎం కె.ప్రియాంక, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ వినికిడిదినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్థానిక దేవాలయం వీధి లో ఉన్న విజయ చెవి ముక్కు గొంతు వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ వినికిడి దినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీన ప్రపంచ వినికిడి దినోత్సవం జరుపుకుంటారని, ఇది వినికిడి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి రిమైండర్గా పనిచేస్తుందని,వినికిడి లోపాలను ముందస్తుగా గుర్తించడం, నివారణ మరియు చికిత్స యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ప్రోత్సహిస్తుందని అన్నారు.సోమవారం నిర్వహించిన వినికిడి పరీక్ష లలో 42 మందికి పరీక్షలు నిర్వహించామని,అవసరమైన వారికి వినికిడి యంత్రాలు అందచేస్తామని తెలిపారు.




ప్రముఖ ముక్కు చెవి గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డా సంతోష్ మాట్లాడుతూ" మన దైనందిన జీవితంలో వినికిడి కీలక పాత్ర పోషిస్తుంది, ఒకరితో ఒకరు సంభాషించడానికి, కనెక్ట్ అవ్వడానికి మరియు జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. వినికిడి పరికరాలలో మూడు రకాలు ఉన్నాయని

చెవి వెనుక (బి టీ ఈ ) అన్ని వయసుల వారికి వర్తిస్తుందని అని ఇన్-ది-ఇయర్ (ఐ టీ ఈ ) : కస్టమ్-ఫిట్ మరియు ఆమోద్యకరమైనదని

కంప్లీట్లీ-ఇన్-ది-కెనాల్ (సి ఐ సి ) దాదాపు కనిపించదు, తేలికపాటి వినికిడి లోపానికి ఉత్తమమైనదని తెలిపారు.సరైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా, మీరు వినికిడిని కాపాడుకోవచ్చు మరియు దీర్ఘకాలిక నష్టం ప్రమాదాన్ని తగ్గించవచ్చని,బిగ్గరగ శబ్దలకి బహిర్గతం కాకుండా ఉండటంవినికిడి రక్షణ పరికరాలను ఉపయోగించడం

క్రమం తప్పకుండా వినికిడి పరీక్షలు చేయించుకోవడం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా నిరోషా, డా సిరాజ్, డా శ్రీవల్లి ,ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసీల ప్రగతి, అభివృద్ధి కొరకు అసెంబ్లీ సాక్షిగా గొంతుఎత్తిన ఆదివాసి ముద్దుబిడ్డ

## - పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



ప్రజాభూమి, జీలుగుమిల్లి

నేడు జరిగిన అసెంబ్లీ సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివాసుల తరఫున అసెంబ్లీలో వారికి గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు సరి చేస్తూ, మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గిరిజనులను ఆదుకోవాలని కోరారు. అలాగే పోలవరం నియోజకవర్గం అభివృద్ధిలో కృషి చేయాలని కోరారు.

1. జీవో నెంబర్ 3 ని గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నటువంటి గిరిజన ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వల్ల వ్యవహరి సరైన వాదనలు వినిపించలేదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ త్రీని ఏమైనా చేయగలదా ? కచ్చితంగా G.Oనెంబరు 3 ని అమలు చెయ్యాలి .

2.వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఏజెన్సీ ప్రాంతంలో ఉండే ఐటీడీఏ లను సంబంధించి ట్రైబల్ సప్లై నిధులు సరిగ్గా కేటాయించలేదు. ఐటీడీఏలో వైటిసి సంస్థలు సంబంధించి గత ప్రభుత్వంలో గిరిజన నిరుద్యోగ యువత వైటిసి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం దీనిపై ఏమి తీసుకుంటుందో తెలపగలరు! కచ్చితంగా ట్రైబల్స్ సప్లై నిధులు కేటాయించగలరు.

3. ప్లైన్ ఏరియాలో ఉన్నటువంటి అనేక గిరిజనులు ఉన్నటువంటి వారి యొక్క గిరిజనులు ఉండే హక్కు కోల్పోతున్నారు. వారిని ఏజెన్సీ కలుపుటకు మన ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? సంబంధిత ఐటీడీఏలో చేర్చి వారికి చేయూత అందించాలి అని శాసనమండలి ఎలుగెత్తి సాటారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఐటిడిఏ పి వో కె. రాములు నాయక్



ప్రజాభూమి బుట్టాయగూడెం.

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కోట రామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బుట్టయిగూడెం నందు జరుగుచున్న ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షా కేంద్రాన్ని సోమవారం పరిశీలించినారు. జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును కళాశాల ప్రిన్సిపాల్ కుసుమను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుట్టాయగూడెంలో బాలికల పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

# చిచ్చిడి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు



ప్రజా భూమి ,వేలేరుపాడు

తూర్పుమెట్ట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చిచ్చిడి ప్రసాద్ గత కొద్ది రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది.మండలానికి చెందిన జనసేన అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ ఆధ్వర్యంలో 10000(పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం సోమవారం నాడు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గణేషుల ఆదినారాయణ మాట్లాడుతూ ప్రసాద్ హార్ట్ ఎటాక్ తో చిన్న వయస్సులోనే మృతి చెందాడం చాలా బాధాకరం అని అన్నారు. జనసేన పార్టీకి ఎనలేని కృషి చేయడం జరిగింది.నిత్యం గ్రామ సమస్యలు, అభివృద్దే ధ్యేయంగా జనసేన పార్టీలో పని చేసిన వ్యక్తి అని,అలాంటి వ్యక్తి నీ కోల్పోవడం బాధాకరం అని అన్నారు. జనసేన పార్టీ అతని కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మెచినేని సంజయ్, కొవ్వల క్రాంతి కుమార్, బొద్దుల శివరామ్, దేవిరెడ్డీ సుధాకర్, కెచ్చెల శ్రీనివాస్ రెడ్డి,నాగుపల్లి వెంకన్న, కమ్మచిచ్చు కిరణ్,పోట్ల మోహన్, కొర్రి కౌశిక్, తదితరుల పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత




ప్రజాభూమి, వి.ఆర్.పురం

జంతువులను రక్షించడం ద్వారా భూమికి మరియు రాబోయే తరాలకు ఉజ్వల భవిష్యత్తును మనం హామీ ఇవ్వగలమని, అందుకే వన్యప్రాణులకు హాని కలిగించకుండా వాటి సంరక్షణ అందరి బాధ్యత అని సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి కె వి ఎస్ రాఘవరావు అన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా స్థానిక అటవీశాఖ అధికారులు, కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో రేఖపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, కస్తూర్బా పాఠశాల వద్ద విద్యార్థులకు వన్యప్రాణులపై వ్యాసరచన పోటీలను నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ ఫారెస్ట్ అధికారి కె వి ఎస్ రాఘవరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 3న ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని వృక్షజాలం మరియు జంతుజాలం ??యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి జరుపుకుంటామని, ఇది ఆహారం, స్వచ్ఛమైన గాలి మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుంది కాబట్టి, ప్రకృతి సమతుల్యతను కాపాడటానికి వన్యప్రాణులు చాలా అవసరం అని, ఈ రోజు వ్యక్తులు స్థిరమైన జీవనశైలిని స్వీకరించడానికి, పరిరక్షణ చొరవలకు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రశాంతమైన సహజ ప్రపంచంలో జీవించడానికి ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రథంపై మార్కండేయ స్వామి రథోత్సవం



ప్రజాభూమి మార్కాపురం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్కాపురంలో శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి రథోత్సవం.రథంపై పట్టణంలోని నాలుగు మాడవీధులలో విహరిస్తున్న పార్వతీ పరమేశ్వరులను దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు ఓం నమః శివాయ,ఓం నమః శివాయ నామస్మరణతో రథోత్సవం వెంట నడిచిన భక్తులుభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసుల భద్రత ఏర్పాట్లు.

# ఆప్కాస్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

## పర్మనెంట్ ఉద్యోగుల బకాయి సరెండర్ లీవ్స్ బిల్లు,డీఏలు తక్షణమే చెల్లించాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ






ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా మార్చి 3న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరిగింది. ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు కిర్ల కృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. కిర్లకృష్ణారావు మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాసును రద్దు చేస్తామని, ప్రైవేటు బడావ్యక్తులకు, వారి ఏజెన్సీలకు పనులు అప్పగిస్తామని మంత్రి వర్గ సభ్యులు పత్రికలలో ప్రకటించడంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో దసలి వారి పోరాటాలకు పిలుపునిచ్చిందని ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తున్నామని, ఆప్కాసును రద్దు చేస్తే మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లింపు, పనులు అప్పగింత మున్సిపల్ శాఖకే బాధ్యతలు అప్పగించాలని, బడా వ్యక్తులకు వారు ఏజెన్సీలకు అప్పగించద్దని, ఆప్కాస్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, గత మూడు సంవత్సరాలుగా పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవులు ఎన్కాష్మెంట్, మూడు డిఏలు తక్షణమే చెల్లించాలని, జనాభా ప్రాతిపదికన సిబ్బందిని పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన లేదా రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికులు వల్లే ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల వయసు 62 సంవత్సరాల కు పెంచాలని ఆయన అన్నారు. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ, సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు డబ్బా లు,చీపుర్లు, పారలు, గుణపాలు కొరత తీర్చాలని, కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ కార్మికుల 5 నెలల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, పిఠాపురం శాసనసభ్యులు, మరియు డిప్యూటీ సీఎం కే. పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పురపాలక సంఘంలో టాయిలెట్ మల విసర్జనలు శుభ్రం చేసే కార్మికులకు కేవలం 4 వేల రూపాయలు మాత్రమే జీతాలు మంజూరు చేస్తున్నారని వారి జీతాలు తక్షణమే పెంచాలని ఆయన అన్నారు. సామర్లకోటలో పీహెచ్ వర్కర్లచే డ్రైవర్లు పనులు చేయిస్తున్నారని తక్షణమే పనులు నిలుపుదల చేయాలని, వారికి ప్రమాదాలు జరిగితే అధికారులే బాధ్యత వహించాలని, డిప్యూటేషన్ పేరుతో కార్మికులను సొంత పనులు చేయిస్తున్నారని వీటిని వెంటనే నిలుపుదల చేయాలని ఆయన అన్నారు. మా సమస్యల పరిష్కరించకపోతే మార్చి 11 తేదీన చలో విజయవాడ వెళ్ళుటకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ధర్నా అనంతరం ఏ ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బంగారు రాజేషు, బొబ్బిలి ఈశ్వరరావు, బొబ్బిలి సత్యనారాయణ, ఎల్లారావ్, బొత్స శ్రీను, దోకుమూరు సురేష్, బంగారు అప్పారావు, కన్నా, సురేష్, అర్జున్ రావు, సింగంపల్లి అప్పారావు, కాకినాడ, పిఠాపురం,సామర్లకోట, గొల్లప్రోలు ప్రాంతాలనుండి సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ వై .లక్ష్మి మాట్లాడుతూ ఒకనాడు వంటింటికి పరిమితమైన మహిళ నేడు సకల రంగాల్లోనూ సమున్నత స్థానంలో విశేష కృషి చేస్తుందన్నారు. ఇంటా బయట నేడు మహిళలు విస్తారమైన, విశాలమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆధునిక మహిళల అద్భుత ప్రస్తావనానికి అనుగుణంగా మన సమాజ సాంస్కృతిక విలువల నిర్మాణం జరగాలని అన్నారు. సచివాలయ కార్యదర్శి శిరీష మాట్లాడుతూ బాల్యంలోనే పిల్లలకు స్త్రీ సమర్థతను, శక్తియుక్తులను, తెలివైన నిర్ణయాలు చేయగలరనే విషయాలను తెలియజేయాలన్నారు. వివక్ష తగదని, ఇద్దరూ సమానమే అనే భావన నెలకొన్న నాడు మార్పు సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో సిడిపిఓ వై .లక్ష్మి, సచివాలయ కార్యదర్శి శిరీష , ప్రానిక్ హీలింగ్ వైద్యురాలు ఎం. వరలక్ష్మి, పోషకాహార నిపుణురాలు మల్లీశ్వరి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్ ,ప్రసాద్ నాయుడు, కృష్ణమోహన్ ,శిరీష, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పి ఎస్ శర్మ కి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



ప్రపంచంలో 56 దేశాల సభ్యత్వం కలిగిన కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్ లో క్షయ వ్యాధి నివారణ కొరకు 12 మంది సభ్యుల తో ఏర్పాటుచేసిన ఉప సంఘంలో భారతదేశం నుంచి ముగ్గురు డాక్టర్లను ఎంపిక చేయడం జరిగిం దని వారి ముగ్గురిలో జిల్లా నుండి డాక్టర్ పి ఎస్ శర్మ సభ్యులుగా ఉండ డం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమ వారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు క్షయ వ్యాధి అపోహ నిర్మూలన గురించి ముద్రించిన ముద్రికను జిల్లా కలెక్టర్ ఈ సంద ర్భంగా విడు దల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన ఉప సంఘంలో మన రాష్ట్రానికి చెందిన అమలాపు రం వాస్త వ్యులైన డాక్టర్ పి ఎస్ శర్మకు అవకాశం లభించడం హర్ష నీయమ న్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ డాక్టర్ శర్మకు అభినందనలు తెలుపు తూ క్షయ వ్యాధి నివారణ అందరి బాధ్యత అని ప్రతి పౌరుడు క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలని తెలిపారు ఈనెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన క్షయ వ్యాధి నిర్మూలన గురించి అవ గాహన కార్యక్రమం ప్రజలతో ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ పి ఎస్ శర్మ తెలిపారు ప్రతి ఒక్కరూ యొక్క అవగాహన సదస్సుకు హాజరై క్షయ వ్యాధి పట్ల ప్రజలకు ఉన్న అపోహలను సందేహాల ను నివృత్తి చేసుకునేందుకు చక్కటి వేదికన్నారు.

# డిఎల్ పిఓ తో పంచాయతీ కార్యదర్శుల సమావేశం




ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద డిఎల్ పిఓ బాలామణి పంచాయతీ కార్యదర్శుల తో సోమవారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ పారిశుధ్య సిబ్బందితో దగ్గరుండి శానిటేషన్ పనులు చేయించాలని,చెత్త సేకరణ చేపట్టి తడి చెత్త, మరియు పొడి చెత్త ను వేరు చేసి చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఇంటి పన్నులు వసూలు చేసి,ఆ వచ్చిన సొమ్మును గ్రామాభివృద్ధికి ఉపయోగించాలని అన్నారు . ఇంటి పన్నుల వసూలు విషయంలో అలసత్వం చూపిన వారికి మెమో ఇష్యూ చేయడం జరుగుతుందని బాలామణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి కట్టా చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి తరంగిణి పాల్గొన్నారు.

## అఘాయిత్యాలను ఎదుర్కోవడానికి శక్తివంతులు కావాలి

-మహిళలందరూ ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పిలుపు
- నగరంలో "అనంత ఆత్మరక్షణ" కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి, అనంతపురము

ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడంలో మహిళలే స్వయంగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. మహిళా లోకానికి పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థినులకు ఆత్మ రక్షణ నైపుణ్యాలను నేర్పించే అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ నగర్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం విద్యార్థులకే కాకుండా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఆత్మరక్షణ, మానసిక ధైర్యం తదితర అంశాలపై విద్యార్థులకు, యువతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 495 ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న 45,640 మంది విద్యార్థులకు 20 సెషన్లలో ఈ నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు ఈ నైపుణ్యాలు నేర్చుకోవాలని, ఈ కార్యక్రమం తర్వాత కూడా వారు నిత్యం విద్యార్థినులకు ఈ మెలకువలను బోధించాలని పిలుపునిచ్చారు. అవసరమైన మేరకు ఇంకా ప్రతి మహిళ ఆత్మ రక్షణ మెలకువలను నేర్చుకునేలాగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆడది అబల కాదు సబల అని నిరూపించేలాగా అనంత మహిళా శక్తి ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమగ్ర శిక్ష ఏపీసి శైలజ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మామూలు విద్యతో పాటు ఆత్మ రక్షణ విద్య కూడా సమాజంలో విద్యార్థులకు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల పరీక్షల సన్నద్ధతకు ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా సజావుగా కార్యక్రమాలను పూర్తిచేసేలా ఇన్స్ట్రక్టర్లతో ప్రధానోపాధ్యాయులు సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఏపీసి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం అనంతపురం తహసిల్దార్ హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఏఎమ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, గురువుని కృష్ణ, నారాయణస్వామి, పాఠశాల హెచ్ఎం శామ్సన్ కుమార్, శిక్షణ నిర్వాహకులు మురళి, రవి, స్వరాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానుజా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# అల్లిపూడిలో ముగిసిన శివరాత్రి వేడుకలు
## - అన్నసమారాధనకు విశేషస్పందన



ప్రజాభూమి కోటనందూరు

కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో ముగిసాయి.ఇక్కడ శ్రీఉమామహేశ్వరి ఆలయంలో శివరాత్రిని పురస్కరించుకుని పలు పూజా కార్యక్రమాలు జరిగాయి.ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఇవాళ మహా అన్నసమారాధన జరిగింది.భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# పుష్కర కు కోటి ఇవ్వండి తుని మండలాన్ని సస్యశ్యామలం చేయండి. అసెంబ్లీలో యనమల దివ్య



ప్రజాభూమి తుని

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది పుష్కరకు నిధులు ఇవ్వండి రూ.9 కోట్లకు వినతి తుని మెట్ట ప్రాంతానికి వర ప్రసాదనిగా మారిన పుష్కర ఎత్తిపోతల పథకానికి రూ.9.50 కోట్ల రూపాయలు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యురాలు యనమల దివ్య ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్ళారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా నీటిపారుదల రంగమీద జరిగిన చర్చలో సోమవారం ఆమె అసెంబ్లీలో ఈ అంశం ప్రస్తావించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో పుష్కర పథకం అభివృద్ధికి నిధులు ఇవ్వక గ్రహణ పట్టించారని ఫలితంగా లక్ష్యం మేరకు తుని నియోజకవర్గంలో కాలువ చివరి భూములకు నీరు చేరటం లేదన్నారు. ఈ విషయం లో ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ స్థాయిలో పరిశీలన చేసి కాలువల మరమ్మతులు, షట్టర్లు ఏర్పాటుకు 9.50 కోట్లకు ప్రతిపాదనలు సమర్పించారు.గత సమావేశంలో సభ ద్వారా మంత్రిగారికి తెలుపగా 50 లక్షలు ఇచ్చారని మిగిలిన నగదు మంజూరు చేయాలని యనమల దివ్య కోరారు

# కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయండి
## మంత్రి నాదెండ్లకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల విన్నపం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల పౌరసరఫరాలశాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ కి వినతి పత్రం అందజేశారు.జనసేన ప్లీనరీ సమావేశం భూమిపూజ నిమిత్తం పిఠాపురం విచ్చేసిన మంత్రి నాదెండ్లను కలిసి వినతి పత్రం అందజేశారు.మంత్రి మాట్లాడుతూ క్యాబినెట్ లో మీ సమస్య పై చర్చిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికీ,విద్యాశాఖా మంత్రి లోకేష్ దృష్టికి విషయం తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కాకర చిన్నబ్బాయి,జి.విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# చార్ ధామ్ పాదయాత్ర చేస్తున్న యువకుడిని సత్కరించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



ప్రజా భూమి జగ్గంపేట

గుజరాత్ నుంచి బయలుదేరిన 22 సంవత్సరాల ఓ యువకుడు ఆధ్యాత్మిక చింతనతో చార్ ధామ్ పాదయాత్ర పేరిట జ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు దాదాపు 16 వేల కిలోమీటర్లు కాలినడకన పాదయాత్ర చేసుకుంటూ సోమవారం జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేట జాతీయ రహదారి మీదుగా వెళుతున్న ఆ యువకుడిని చూసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి అతన్ని స్థానిక రుచి హెూటల్ కి తీసుకువచ్చి సాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. 22 సంవత్సరాల వయసులో పాదయాత్రగా దైవదర్శనాలు చేపడుతున్న ఆ యువకుడిని అభినందించారు. అనంతరం ఆ యువకుడికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి భోజనం, నిద్రించేందుకు బస ఏర్పాటు చేశారు. ఈరోజు మొత్తం విశ్రాంతి తీసుకుని రేపు ఉదయం అల్పాహారం తీసుకుని ఇక్కడ నుండి బయలుదేరుతారు ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరికి ఆ యువకుడు కృతజ్ఞతలు తెలిపి పాదయాత్ర ముందుకి కొనసాగించారు.

# జగ్గంపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు



ప్రజా భూమి జగ్గంపేట

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి జగ్గంపేటలో ఐసీడీఎస్ సీడీపీవో పూర్ణిమ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ తాసిల్దార్ జేవియర్ రమేష్ హాజరయ్యారు. మహిళా విద్య ఆవశ్యకత, బాల్య వివాహాల నివారణ, మహిళా చట్టాల, మహిళా రక్షణ పట్ల అవగాహన కల్పించారు. మానవహారం నిర్వహించారు. ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో జిల్లా ఎస్పీ జి.బిందు మాదవ్




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా సాయుధ దళాల మొబలైజేషన్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ను సోమవారం స్థానిక పెద్దాపురం ఫైరింగ్ రేంజ్ లో నిర్వహించారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్పీ అత్యాధునిక ఏ కే -47, ఇన్సాస్, ఎస్ ఎల్ ఆర్ ఎస్ ఎం 5 తదితర లాంగ్ రేంజ్ మరియు షార్ట్ రేంజ్ 9%వీవీ% పిస్టల్ ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.జిల్లాలో సాయుధ దళ అధికారులు, సిబ్బంది చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కర రావు అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాస రావు, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, ట్రైనీ డిఎస్పీ జీవన, ఆర్ఐ.ఏఆర్. నరసింహ మూర్తి, సాయుధ దళ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి కి చేయూత ఇవ్వండి సార్
## ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ సోమవారం పాల్గొన్నారు. ఈ సమావేశాలు అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రత్తిపాడు నియోజవర్గంలోని అన్ని స్కూళ్లకు ప్రహరి గోడలు నిర్మాణం, సురక్షిత మంచినీరు అందించేందుకు ఆరో ప్లాంట్లు ఏర్పాటులకు చర్యలు చేపట్టాలని , అలాగే అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రత్తిపాడు ప్రధాన ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చడం, ఏలేశ్వరం అప్పన్నపాలెం బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టడం, శంకవరం మండలంలో శిధిలావస్థలో ఉన్న వివిధ భవనాల పునః నిర్మాణం వెంటనే చేపట్టడానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని, నియోజవర్గంలో వివిధ ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మాణం నకు అవసరమైన నిధులు విడుదల చేయాలని, అలాగే సిసి రోడ్లు నిర్మాణము , రౌతులపూడి మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం, సిబ్బందికి అవసరమైన పోలీస్ వాహనాలు ఏర్పాటు కి చర్యలు తీసుకోవాలని కోరారు. వీటి తో పాటుగా ఎప్పటి నుంచో ఆగిపోయిన ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుంచి జె. అన్నవరం ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం అత్యవరం గా చేపట్టెందుకు చొరవ చూపాలని ముఖ్య మంత్రి ని సత్య ప్రభ కోరారు.

# కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ కురూ.515. ౯౫ కోట్లు కేటాయింపు పై హర్షం
## ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు, కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు రుణపడి ఉంటాం
## రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

ప్రజా భూమి జగ్గంపేట



ఇటీవలే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.515.95 కోట్లు నిధులు కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేట ఆయన కార్యాలయంలో కొండబాబు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఇందులో భాగంగానే వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహర్పణ దినోత్సవం అధికారకంగా నిర్వహించారని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి 515.95 నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి లోకేష్ కి మంత్రి సవిత కి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ రుణపడి ఉంటామని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంతోనే అన్ని సామాజిక కులాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఆర్యవైశ్యులకు నిధులు కేటాయించడం ద్వారా మరోసారి రుజువైందని అన్నారు. కష్టాల్లో ఉన్న ఆర్యవైశ్య యువతకు విద్య, ఉపాధికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఇందుకు ఆర్యవైశ్యులందరూ రుణపడి ఉంటామని రాబోయే రోజుల్లో మరిన్ని రుణాలు వచ్చే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కొండబాబు అన్నారు.

# డ్రైవర్ ఎస్ వి రమణ సస్పెన్షన్ పై ఏలేశ్వరం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కి సంబంధించిన డ్రైవర్ ఎస్ వి రమణ. ఈ 601682 ను 1/2019 సర్క్యులర్ కు విరుద్ధంగా చేసిన అక్రమ సస్పెన్షన్ ను వ్యతిరేకిస్తూ, ఉదయం మొదటి డ్యూటీ నుండి ఆర్టీసీ ఉద్యోగస్తులంతా ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేస్తూ, మధ్యాహ్నం గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గేట్ మీటింగ్ లో ఎస్.వి రమణను విధుల్లోకి తీసుకునే వరకు తొమ్మిది రోజులపాటు నిరసన దీక్ష కొనసాగిందని, అయితే ఆర్టీసీ యాజమాన్యానికి చీమకుట్టినట్లు కూడా లేదని, అందువలన పదవ రోజు అయిన నేటి నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నామని అన్నారు.తమ తప్పులను తెలుసుకొని ఎస్వీ రమణను విధులలోకి తీసుకోవాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఈ దీక్షలు ఉధృతం అవుతాయని అన్నారు. తమ నిరసన యొక్క ప్రధాన డిమాండ్ డ్రైవర్ ఎస్ వి రమణ ను విధుల్లోకి తీసుకోవడమేనని, తమ డిమాండ్ ను నెరవేర్చకపోతే నిరాహార దీక్ష ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర రూపం దాలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్ష ఈరోజు కె ఏ రావు, మరియు ఎన్ఎస్ రాజు అనే డ్రైవర్లు కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఎన్ ఎం యు ఏ కార్యదర్శి కే త్రిమూర్తులు మాట్లాడుతూ, ఈ సస్పెన్షన్ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లోనూ, మున్సిపల్ కమిషనర్ కు, మండల తాసిల్దార్ కు, ఆర్డీవో కు, కంప్లైంట్ చేశామని, జిల్లా కలెక్టర్కు ఫ్యాక్స్ మెసేజ్ ద్వారా కంప్లైంట్ చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ కార్యదర్శి కే త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు బి కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నేకూరి ప్రకాశరావు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో అన్నదానం
## ఈ వారం అన్న క్యాంటీన్ దా త గోకవరం గుబ్బలమ్మ గుడి కమిటీ చైర్మన్ ఆచంట రాజబాబు కుమారుడు ఆచంట బాబి

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం గోకవరం గుబ్బలమ్మ గుడి కమిటీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు ఆచంట రాజుబాబు విజయలక్ష్మి దంపతుల కుమారుడు టిడిపి యువనేత ఆచంట బాబి డాక్టర్ శిరీష దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) దా త ఆచంట రాజు, బాబీ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు ఆచంట రాజు, ఆచంట బాబి ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేగల సత్తిబాబు,గోకాడ వెంకటేశ్వరరావు, గోకాడ వెంకటలక్ష్మి,, తుమ్మ గంటి వీరబాబు, చిక్కాల సుగుణ, చిక్కాల శ్రీను, చిక్కాల లక్ష్మణ్, కోడూరి రమేష్, గారపాటి సత్తిబాబు, ఎండి కాజా, పుర్రె వీరబాబు, గుర్రన్న, సాంబారపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కాత్రవులపల్లి పిహెచ్సీలో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ , వైద్యుడు శివ బాబుల పై చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట మండలం కాట్రవుల్లపల్లి గ్రామంలో పిహెచ్సి లో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ కనకరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని సోమవారం ఆశ వర్కర్లు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆశ వర్కర్స్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. బేబీ రాణి ఆధ్వర్యంలో పిహెచ్సి ఎదుట కనకరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని , దళిత నాయకుడని చెప్పుకుంటున్న పులి ప్రసాదును అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బేబీ రాణి మాట్లాడుతూ పీహెచ్ సి లో పని చేస్తున్న ఆశ వర్కర్లు మహిళలని చూడకుండా దుర్భసలాడడం చాలా దారుణమైన చర్యన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు విన్నవించగా కనకరాజు తో కుమ్మక్కైన వైద్యుడు శివ బాబు లు ఇద్దరు ఎం ఎల్ హెచ్ పీ లను సెక్మెంట్ చేస్తున్నారు అని ఇద్దరినీ పిహెచ్సి పరిధిలోనే ట్రాన్స్ఫర్ చేశారు గాని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమల్ల పద్మ , జగ్గంపేట మండలం ఆస వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ విద్యార్థుల ఘనవిజయం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మెయిన్ క్యాంపస్ లో నిర్వహించిన సవిస్కార-2కే 25" రాష్ట్ర స్థాయి పోటీల్లో ఓవరాల్ చాంపియన్ షిప్ గెలుపు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ,ఎం ఎస్ ఎన్ క్యాంపస్, కాకినాడకు చెందిన వాణిజ్య %డ% మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం (డీసీఎంఎస్ ) విద్యార్థులు రాష్ట్రస్థాయి వాణిజ్య మరియు మేనేజ్మెంట్ పోటీలైన సవిస్కార 2 కే 25 లో ప్రతిభ చూపించి ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని %మీచీ% క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ విద్యార్థులను, ఫ్యాకల్టీని అభినందించారు. ఈ పోటీల్లో డీసీఎంఎస్ విద్యార్థులు 12 విభిన్న విభాగాల్లో ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారు. గెలుచుకున్న ముఖ్య విభాగాలు ఈ విదంగా ఉన్నాయి.క్లూ క్వెస్ట్ 1%ఎ%వ స్థానం యంగ్ మేనేజర్ 1 వ అండ్ 2 వ స్థానం బుల్ వి ఎస్ బేర్ 2 వ స్థానం బిజినెస్ క్విజ్ 1 వ స్థానం మార్కెట్ మేకర్స్1 వ స్థానం హెచ్ ఆర్ కేస్ స్టడీ2 వ అండ్ 3 వ స్థానం లిప్ టిప్ప అండ్ 2వ స్థానం ట్రెజర్ హంట్ 1వ అండ్ 2వ స్థానం ఈ ఎ.ˇ ు న వి జ య ˇ ు ం లో భాగస్వాములైన డిపార్మెంట్ హెడ్ డా. డి. అజయ్ రత్నం అధ్యాపకులు డా. ఎం. శ్రీరామ రాజు, డా. ఎల్. మదు కుమార్, మాణికంతేశ్వర రెడ్డి, మనోజ్ దేవ, డా. ఈ. అప్పారావు, డా. ఎం. శ్రీదేవి, డా. ఉమా రజిత మరియు విభాగంలోని ఇతర బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ విజయంతో ఎం ఎస్ ఎన్ క్యాంపస్ ఖ్యాతిని మరింత పెంచిన విద్యార్థులు లిఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్, రాజమహేంద్రవరం వేదికగా గత శనివారం నాడు విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్నశ్రీ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని స్వీకరించారు. విద్యార్థుల సమష్టి కృషికి, అధ్యాపకుల మద్దతుకు, మరియు విశ్వవిద్యాలయ ప్రోత్సాహానికి ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగామని ఎం ఎస్ ఎన్ క్యాంపస్ టీం ఆనందం వ్యక్తం చేసింది.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# సర్ వి వి రామన్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి అమలాపురం

అమలాపురం లోని శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ ఎడ్యుకేషనల్ వింగ్ సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సర్ సివి రామన్ విద్యార్థులు వారి ప్రతిభను కనుపరిచారు. పి పూజిత, వై చరిత, సిహెచ్ స్నేహ శ్రీ పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించారు ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవణ వేణుగోపాలరావు విజేతలను అభినందించారు. భావవ్యక్తీకరణను అభివృద్ధి చేయటంలో ఇలాంటి వ్యాసరచన పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు ఎప్పుడు తరగతి గది పాఠాలతో పాటు బాహ్య ప్రపంచం పోటీ పరీక్షల్లో కూడా పాల్గొని వారిలో ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం చేపట్టవలసి వుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కె.పెద్దిరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# పదివేల మంది రైతులకు గుర్తింపు సంఖ్య నమోదు.

## కాజులూరు వ్యవసాయ అధికారి అశోక్

ప్రజాభూమి,కాజులూరు.



ప్రభుత్వ ఆదేశాలు మేరకు కాజులురు మండలంలో 10,వేల మంది రైతులకు"రైతు గుర్తింపు సంఖ్య నమోదు" పూర్తి చేయడం జరిగిందని కాజులూరు వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలియజేశారు.ఈమేరకు ఆయన ఈవిషయాన్ని తెలిపారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు సొంత భూమి కలిగిన ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుని ఆయా ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని రకాల సేవలను పొందాలని అశోక్ కోరారు. మండలంలో ఇప్పటివరకు 10వేల మంది రైతులు తమ గుర్తింపు సంఖ్య పొందారని, అయితే ఇంకా సుమారు 3500 మంది రైతులు ఇంకా నమోదు చేసుకోవాల్సి ఉందని ఆయన తెలిపారు. వీరు తమ భూమి ఉన్న గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని నేరుగా కాని లేదా ఫోన్లో గాని సంప్రదించినట్లు అయితే వెంటనే గుర్తింపు సంఖ్య కేటాయించ బడుతుందని ఎఓ అశోక్ ఈసందర్భంగా తెలియజేశారు.మిగిలిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ద్వారా అందజేసే పలురకాల సేవలు పొందాలని అశోక్ సూచించారు.

# హిందూ దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి

## మంత్రి సుభాష్ తండ్రి సత్యం.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్రంలో హిందూ దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, వాసంశెట్టి సత్యం అన్నారు. సోమవారం రామచంద్రపురంలోని స్వయంభూ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం నవమ వార్షికోత్సవ మహొాత్సవ కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సప్తనది జలాలతో స్వయంభూ అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.



అనంతరం లక్ష చామంతి పూలతో పూజా కార్యక్రమం, అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పరిరక్షణతో పాటు, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పలు పటిష్ట చర్యలు తీసుకున్నారని అన్నారు. రామచంద్రపురంలో స్వయంభూ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం కలిగి ఉండటం ఈ ప్రాంత వాసుల అదృష్టమని పేర్కొన్నారు. శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దయ ఉంటే సద్విద్య మన వెంట ఉన్నట్టేనని, అమ్మవారిని నిత్యం పూజించడం ద్వారా జ్ఞాన సముపార్జన పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కూటమి నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# శాస్త్రోక్తంగా సీతారామ ఆలయ ప్రతిష్ట : భారీ అన్నదానం

ప్రజాభూమి, సామర్లకోట,

సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భద్రాద్రి సీతారామ ఆలయం ప్రతిష్ట పూజలు సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ గురు స్వామి వాసుదేవ గురు స్వామి నేతృత్వంలో విశేష పూజలను చేపట్టారు. విగ్నేశ్వర పూజ, అంకురార్పణ, కలసస్థాపన పూజల అనంతరం ఆలయం వద్ద గణపతి హెూమం పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్టించారు. ప్రతిష్ట పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజలో ఆలయ కమిటీ నాయకులు గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తాం :జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం

అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాపై ప్రత్యేక తనిఖీలు చేపడుతూ అక్రమంగా ఇసుక తరలింపు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు ఈ సంద ర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో భవన, రోడ్ల నిర్మాణ రంగాల డిమాండ్ కు అనుగు ణంగా ఇసుకను సరఫరా చేస్తూ స్టాక్ పాయింట్లలో వర్షాకాలంలో భవన నిర్మాణాలకు అవసరమైన సుమారు 25 లక్షల టన్నుల ఇసుకను నిల్వ చేయాలని ఆదేశించారు. అనధికారకంగా గోదావరి నదిలో ఇసుక త్రవ్వకాలు చేపట్టి అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రతికూల వార్తలు వస్తున్న నేప థ్యంలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సెమీ మెకానైజ్డ్ రీచులలో వారం రోజుల్లో ఇసుక త్రవ్వకాలు ప్రారంభించాలని ఆదేశించారు.



ఇసుక తవ్వకాలు కొరకు ఐదు రీచ్ లను ప్రతిపాదించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడం జరిగిందని వీటి పర్యావరణ అను మతులు కొరకు కాలుష్య నియంత్రణ మండలి జిల్లా స్థాయి అధికారి కృషి చేయాలని ఆదే శించారు. ప్రస్తుతం తవ్వకాలు జరుగుతున్న రీచులలో గుర్తించిన ఇసుక నిల్వల కొరకు పూర్తిగా తవ్వకాల నిర్వహించి స్టాక్ పా యింట్లలో నిల్వలు చేయాలని ఆదేశించారు. విశాఖపట్నం జిల్లా యంత్రాంగం జిల్లాలో భవన నిర్మాణాల వరకు ఒక రీచ్ ను కేటాయించాలని కోరిందని ఆ మేరకు పొడగట్లపల్లి ఇసుక రీచును విశాఖపట్నం జిల్లా భవన నిర్మాణ రంగానికి కేటాయించడం జరుగుతుందన్నారు. అక్రమ రవాణా అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ బృందంలో సభ్యులుగా ఉన్న రవాణా పోలీసు రెవెన్యూ అధికారులు వారానికి కనీసం రెండు సార్లు అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. స్థానిక వినియోగదారులు బల్క్ వినియోగదారులకు ఒక క్రమ పద్ధతిలో ఇసుకను సరఫరా చేయాలని ఎక్కడా ఇసుక సరఫ రాలో లోటుపాట్లకు ఆస్కారం లేకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాల న్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి ఎల్ వంశీధర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాస రావు. కాలుష్య నియంత్రణ మండలి కార్య నిర్వాహక ఇంజనీర్ శంకర్రావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ కృష్ణారెడ్డి డిపిఓ శాంత లక్ష్మి మత్స్యశాఖ జిల్లా అధికారి ఎన్ శ్రీనివాస రావు రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా చూసేలా గోదావరి పుష్కరాలు నిర్వహించాలి

- ప్రభుత్వం శాశ్వత కట్టడాలు నిర్మించాలి
- మహా కుంభమేళా తరహాలో విజయవంతం చేయాలి
- ఇప్పటినుంచే పుష్కరాల అభివృద్ధి పనులు చేపట్టాలి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి రాజమహేంద్రవరం :

మహా కుంభమేళా తరహాలో దేశమంతా మనవైపు చూసేలా గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో సభాధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడే అవకాశం ఇవ్వడంతో పుష్కరాల అభివృద్ధి పనులు గురించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడారు. గోదావరి పుష్కరాలకు ఇంకా రెండేళ్ళ సమయం ఉందని, తన నియోజకవర్గంతో పాటు రాజమండ్రి రూరల్, రాజానగరం, కొవ్వూరు ఇంకా గోదావరి పరివాహక ప్రాంత పరిధిలో 12 రోజుల పాటు జరిగే పుష్కరాలకు దేశ వ్యాప్తంగా 15 కోట్ల మంది యాత్రికులు, భక్తులు వస్తారని అంచనా ఉందని చెప్పారు. అయితే ఆరేడు నెలల ముందు పనులు చేపట్టడం కాకుండా వేసవిలో నది ప్రవాహం తక్కవ ఉంటుంది కనుక శాశ్వత కట్టడాలు, అభివృద్ధి పనులు ఇప్పటి నుంచే చేపడితే బాగుంటుందని సూచించారు. మనకు రెండు వేసివి కాలాల సమయం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ శాశ్వత కట్టడాలు నిర్మించే యోచన చేయాలన్నారు. ప్రణాళికాబద్ధంగా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విజ్ఞప్తి



చేశారు. తన నియోజకవర్గ పరిధిలోని కోటిలింగాల ఘాటును 2015 పుష్కరాలకు 1.2 కి.మీ. పొడవునా రికార్డు స్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ ఘాటులో ఇప్పుడు కూడా లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఉపయాగకరం ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభకు తెలిపారు. మహా కుంభమేళాకు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రి నారా లోకేష్ తదితరులు వెళ్ళి పుణ్య స్నానాలు ఆచరించిన అంశాన్ని ప్రస్తావిస్తూ కుంభమేళాకు అన్ని కోట్లమంది భక్తులు వచ్చినా ఏర్పాట్లు బాగా చేశారని మీరు, మంత్రి లోకేష్ చెప్పారని గుర్తు చేశారు. ఇక్కడ నుండి ప్రభుత్వ అధికారుల టీం కూడా వెళ్ళి ఏర్పాట్లు పరిశీలించి వచ్చిందని చెప్పారు. కుంభమేళాకు ఉపయోగించిన సాంకేతికతను, ఇతర అవకాశాలను గోదావరి పుష్కరాలకు కూడా ఉపయోగించుకుని విజయవంతంగా చేయడానికి ప్రణాళికాబద్ధంగా ఇప్పటి నుంచే ప్రభుత్వం శాశ్వత అభివృద్ధి పనులు చేపడితే బాగుంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. అంతకు ముందు పుష్కరాలపై మంత్రి నిమ్మల రామానాయుడు ఇచ్చిన సమాధానానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# పట్టుదల నైపుణ్యం తోడైతే విజయాలకు వయసుతో పనిలేదు

ప్రజాభూమి సామర్లకోట,

పట్టుదల శారీరక దృఢత్వానికి నైపుణ్యం తోడైతే వయసుతో నిమిత్తం లేకుండా అన్ని విషయాల్లో విజయం సాధించడం సాధ్యమని సీనియర్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, రాష్ట్ర కార్మిక నాయకులు, వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు తదితరులు అన్నారు. ఇటీవల తాజాగా హైదరాబాదులో జరిగిన జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడలో 70 ప్లస్ విభాగంలో విన్నర్స్ గాను , 60 ప్లస్ విభాగంలో రన్నర్స్ గాను విజయం సాధించిన ప్రముఖ సీనియర్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు, స్థానిక సెవెన్ హిల్స్ పేపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పసల పద్మ రాఘవరావుకు సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో ఆదివారం సాయంత్రం ఘనంగా అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీ ఎం పి హెచ్ ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సీనియర్ వైద్యులు, సామర్లకోట మున్సిపల్ మాజీ చైర్మన్ డా. చందలాడ అనంత పద్మనాభం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. 70 వసంతాలు పైబడినా పూర్తి ఆరోగ్యంతో అనేక జాతీయ, అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొని విజయం సాధించడం పసల ఆరోగ్యంతో పాటు పట్టుదల ఎంతో సహకరిస్తుందన్నారు. వందేళ్ళ వయసు వరకు ఇదే ఆరోగ్యంతో క్రీడల్లో పాల్గొని మరిన్ని విజయాలు సామర్లకోట, పెద్దాపురం పట్టణాలకు తెచ్చి పెట్టాలని ఆశాబావం వ్యక్తం చేశారు. అభినందన గ్రహీత పద్మ రాఘవరావు మాట్లాడుతూ తన అన్ని విజయాలకు తన స్నేహితులైన రాజా సూరిబాబు రాజు వంటి వారి సహకారం తనకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించిందన్నారు. తన నైపుణ్య పెంపుదలకు దోహద పడిందన్నారు. తను విజయాలకు




సహకరించి గుర్తింపునిచ్చిన పూర్వ విద్యార్థులకు పద్మ రాఘవ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురం పూర్వ విద్యార్థుల సంఘం, సామర్లకోట జెడ్పి ఎంపీ హెచ్ ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం, పెద్దాపురం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సంఘాల నాయకులు సీనియర్ క్రీడాకారులు

పసల పద్మ రాఘవరావును దుస్సాలు వాలు, గజమాలలు, సన్మాన పత్రాలు, జ్ఞాపికలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఇంకా డా. పసల సత్యనందరావు, ఎంద్రు ప్రభాకర్ రావు, కొప్పిరెడ్డి సత్యనారాయణ, గంధం రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, భీమేశ్వరాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, నాయకులు గోలి సత్తిరాజు, ఆర్ ప్రభాకర్ రావు, బిక్కిన సాయి, సకల కళా సమాఖ్య అధ్యక్షులు బడుగు సీతారామరాజు (బాబి), ఆర్కెస్ట్రా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు, చంద్రు గోపాలకృష్ణ, కంచర్ల రామకృష్ణ, ఎంద్రు గోవిందు, కాపుగంటి పైడి రత్నం, కొండపల్లి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణం

ప్రజాభూమి కడియం

కడియం సర్ ఆర్థర్ కాటన్ ఫార్మర్స్ నర్సరీ అసోసియేషన్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షత వహించగా పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా రత్నం అయ్యప్ప, ఉపాధ్యక్షునిగా బోడపాటి గోపితోపాటు మిగతా సభ్యుల చేత మంత్రి దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అయ్యప్ప నర్సరీ రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రులకు వివరించారు. అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ,



దేశానికే తలమానికంగా నిలిచిన కడియం నర్సరీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సభా ముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, సోము వీర్రాజు, ఆకుల వీర్రాజు, వేగుళ్ల లీలా కృష్ణ, బందారు శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో నర్సరీ రైతులు పాల్గొన్నారు.

# రాంబాబు సేవలు అభినందనీయం

ప్రజాభూమి పెద్దాపురం

సమాచార శాఖలో 32 సంవత్సరాల పాటు ఆడియో విజువల్ సూపర్వైజర్గా సేవలందించిన సిహెచ్. రాంబాబు సేవలు అభినంద నీయమని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగా ర్జున అన్నారు. పదవీ విరమణ చేసిన రాంబాబుకు అభినందన సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలో విజువల్ సూపర్ వైజర్గా పెద్దాపురం, కాకినాడ, ఏలూరు కేంద్రాల్లో 32 సంవత్సరాలు సేవలందించారని గుర్తు చేశారు. పాత్రికేయుడు చల్లా విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజరుకుమార్, సి.బాబురావు, జి.ధర్మరాజు, ఎన్.సూరయ్య, ఆర్ఎస్.కుమార్, సిహెచ్.నరేష్, పాల్గొన్నారు.



# బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4000 పెన్షన్ ఇవ్వాలి

## కమిటీలతో కాలక్షేపం చేయొద్దు సిసిపిజి పి విజయ జ్యోతి డిమాండ్



ప్రజా భూమి,కడప సిటీ :

సోమవారం సి సి పి జి ఏఎన్‌డి విజయ జ్యోతి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ప్రకా రం బీసీ డిక్లరేషన్ పేరిట బీసీల కు 50 సంవత్సరాలకే నెలకు రూ.4000 రూపాయలు పెన్షన్ ఇస్తామన్నారు కానీ ఇంతవర కు అమలు చేయలేదన్నారు.బీసీల రక్షణ కోసం ప్రత్యేక చ ట్టం తెస్తామన్నారు కానీ ఇంత వరకు అటువంటి కార్యక్రమం చేయలేదన్నారు. బిసి సబ్ ప్లా న్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్న ర కోట్లు ఖర్చు చేస్తామన్నారు, అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు అయిపోతుంది, ఇం తవరకు అటువంటి ప్రణాళిక ఏమీ లేదని విజయ జ్యోతి ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి13వ తేదీ జీవో నెంబర్16 విడుదల చేస్తూ బీసీ సబ్ ప్లాన్ కింద సంక్షేమ పథకాలు అమలకు క మిటీ వేసి కాలయాపనకు నాం ది పలికారు అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం బిసి డిక్లరేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ ఆమె చేస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిటీ అధ్యక్షులు ఆఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జక రయ్య, పి.డి. సంజయ్ కాంత, మైనుద్దీన్,మామిళ్ళ బాబు,ర ఫీక్ ఖాన్,హమీద్ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ ప్రకటనపై కఠిన చర్యలు

## కడప డి. ఎం. హెచ్.ఓ డాక్టర్‌కె.నాగరాజు

ప్రజా భూమి,కడప సిటీ :

సోమవారం ఒక పత్రిక ప్రకటన లో సుప్రీంకోర్టు ఆదేశాల మేర కు లింగ నిర్ధారణ పై ప్రకటన లు ఇస్తే చట్టరీత్యా కఠిన చర్య లు తప్పవని జిల్లా వైద్య, ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ కే.నాగ రాజు హెచ్చరించారు.కలెక్టర్ ఆ దేశానుసారం పి.సి అండ్ పి.ఏ న్.డి.టి యాక్టును సంబంధిత ఆస్పత్రులు పటిష్టంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరి గా జిల్లా అప్రప్రియేట్ అథారిటీ లో నమోదై చట్టంలోని సూచన లను ఖచ్చితముగా పాటించా లన్నారు.లేనియెడల నిర్వాహ కులకు 50 వేల రూపాయలు నుండి లక్ష రూపాయల వరకు జరిమానా తో పాటు, మూడు నుంచి ఐదు సంవత్సరముల జైలు శిక్ష ఉంటుందని డి.ఎం. అండ్ హెచ్. ఓ డాక్టర్ కె. నాగ రాజు తెలియపరిచారు.

# పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి

ప్రజాభూమి ఒంటిమిట్ట



మండలంలో పండించే పసుపుకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం ఒంటిమిట్ట డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరీకి ఆయన వినతి పత్రం అందించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రైతులుఒక ఎకరా పసుపు పంట సాగు చేయడానికి అరుగాలం శ్రమించి 50 వేల రూపాయలు వరకు ఖర్చు చేస్తున్నారన్నారు తెలంగాణ ప్రభుత్వం మాదిరి ఆంధ్ర ప్రదేశ్ లోపసుపు12వేలరూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించుకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా చూడండి

## ఎం పి డీ వో వెంగముని రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలం లోని మండల ప్రజా పరిషత్ భవనం లో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫిరెన్స్ ప్రోగ్రాం జరిగిన అనంతరం, గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో వెంగమునిరెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఆయన మండల ప్రజా పరిషత్ సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్, పీ ఫోర్ సర్వే తదితర వాటిపై ఎంపీడీవో సమీక్ష చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ రమేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ సుధీర్, హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత కలిగిన సిసి రోడ్లు నిర్మించాలి

## మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



నాణ్యత కలిగిన సిసి రోడ్లు నిర్మించాలని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య తెలిపారు. సోమవారం ఆయన నియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామం జ్యోతి నగర్ నందు 6 లక్షల ఎంజీఎన్నార్జీసి నిధులతో నూతనంగా ప్రారంభించిన సిసి రోడ్డు పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, కాంట్రాక్టరుతో రోడ్డు పనుల నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. రోడ్లను నాణ్యత గా నిర్మించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీను, డీలర్ సుబ్బయ్య, ఆచారి, జిసి పుల్లయ్య, కులాయిరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంచలింగాల కోనలో పరమశివుడుని దర్శించుకుని ,గోపూజ చేసిన మున్సిపల్ ఇంచార్జ్ ,చైర్మన్ లు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని మల్లికార్జున పురం సమీపంలోని కొండ గుహల్లో వెలసిన పంచ లింగాల కోనలో వెలసిన పరమశివుడిని పులివెం దుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసా ద్, పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి లు సోమవారం వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పులివెందుల, మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పరమశివుని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడే ఉన్న గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా పార్టీ నిర్మాణాన్ని పాటిష్టం చేసే దిశగా అడుగులు

## కడప జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



సంస్థాగతంగా పార్టీ నిర్మాణన్ని పాటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని కడప జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక దొరసాని పల్లె లోని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇంటికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి స్థానిక నాయకులతో మరియు నూతనంగా పదవులు పొందిన వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతీ నాయకుడు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా అధికారపక్షం వారు చేసే మోసాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో తెలియచేస్తూ ముందుకు సాగాలని, అందుకు జగన్ మోహన్ రెడ్డి సారాధ్యంలో తామంతా అండగా వుంటామని భరోసా కల్పించారు. అంతగాక ఈ 9 నెలల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఏ కార్యకర్తకు, మరియు నాయకులకు ఇబ్బంది కలిగి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి ఇ బ్బ ం ద ు ల న ు తొలగిస్తామని, తిరిగి 2వ సారి ముఖ్యమంత్రిగా వై యస్ జగన్ మోహన్ రెడ్డిని, 3వ సారి వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే గా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిని గెలిపించి గౌరవాన్ని తిరిగి అందించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు చింతకుంట ఖాజా మొహిద్దీన్, పాతకోట బంగారు రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడిగా పాపన్న రాయల్

ప్రజాభూమి, పులివెందుల



డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడిగా పాపన్న రాయల్ నియమితులయ్యారు. పులివెందుల నియోజకవర్గ అనుబంధ కమిటీ ఎంపికలో పులివెందులకు చెంది న డాక్టర్ పాపన్న రాయల్ కు చోటు లభించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పాపన్న రాయల్ మాట్లాడుతూ వైసిపి అధిష్టానం తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఎన్డీఏ అధికారం చేపట్టిన 9 నెలలకే ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసిన బీసీ రుణాలపట్ల విశ్వసనీయత కనిపించలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాం లో బీసీలను అక్కున చేర్చుకున్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. అర్హత కలిగిన ప్రతి బిసి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఘనత వైసిపి అధినేత సీఎం జగన్ కే దక్కుతుం దన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ రుణాల విషయములో కూడా వైసీపీ ప్రభుత్వానికి మంచి పేరు లభించింద న్నారు. తనకు పదవి వచ్చేందుకు అవకాశం కల్పించిన వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైసిపి సీనియర్ నేత హాలు గంగాధర్ రెడ్డి వైసిపి శ్రేణుల కు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. సందర్భంగా సోమవారం మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డిని కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రొద్దుటూరు లో వేడుకగా మహిళా దినోత్సవ వారోత్సవాలు - డీఎస్పీ పూతి భావన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రొద్దుటూరులో వేడుకగా మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ పూతి భావన తెలిపారు. మార్చి 8వ తేదీన మహిళ దినోత్సవం సందర్భంగా ఈ నెల ఒకటవ తేదీ నుంచి 8వ తేదీ వరకు మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని వికసిత ఫౌండేషన్ మరియు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త కలయికతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహిళ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఫోక్సో యాక్ట్ పై అవగాహన కార్యక్రమాలు ,హెల్త్ క్యాంప్, ఎస్సై కాంపిటీషన్, స్పోర్ట్స్ మీట్, రంగోలి కాంపిటీషన్, మహిళా అభ్యుదయం కోసం ఒక అవగాహన ర్యాలీ, చివరి రోజున వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళలను గుర్తించి వారికి సత్కార కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమ విషయ సమాచారం కొరకు 9154195061 ను సంప్రదించాలని తెలిపారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అవగాహన ర్యాలీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి సోమవారం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 1వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు అవగాహన సదస్సులో భాగంగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ వారు మెప్మా మరియు ఉమెన్స్ సెక్రటరీస్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున ప్రారంభించారు. ఇన్ఫోసిమెంట్ కు అవేర్నెస్ లో భాగంగా బైక్ ర్యాలీ చేయడం జరుగుతుందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క స్లొగన్స్ తీసుకొని బేటి బచావో బేటి పడావో అనే నినాదాలతో మున్సిపల్ ఆఫీసు రోడ్ గాంధీ రోడ్ టీబీ రోడ్ రాజీవ్ సర్కిల్ శివాలయం సర్కిల్ తిరిగి మున్సిపల్ కార్యాలయముకు చేరుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్, ఐసిడిఎస్, మెప్మా, ఉమెన్స్ సెక్రటరీస్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకువ్యాసరచన పోటీలు

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణంలో సోమవారం మహిళా దినోత్సవ, వారోత్సవాల్లో భాగంగా పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళలు, పురుషుల, సమానత్వం అనే సబ్జెక్టుపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు ఎస్సై మొహిద్దిన్ తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ రచన చేసిన వారికి ఈనెల 8వ తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయన్స్ టైలరింగ్ సెంటర్ ప్రారంభం

## మహిళల సాధికారికత మదర్ థెరెసా ఫౌండేషన్ లక్ష్యం ఏపీ ఆహార భద్రత చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అనాధాశ్రమం, హాస్పిటల్, ఫైవ్ రుపీస్ ఫుడ్ క్యాంటీన్, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి ఎన్నో కార్యక్రమాలతో సమాజ సేవలో వినూత్న శైలిలో ముందుకెళుతున్న మదర్ థెరెసా ఫౌండేషన్ మహిళల సాధికారికత కోసం మరో అడుగు ముందుకేసి ఆరు నెలల పాటు ఉచితంగా టైలరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి 20 మంది మహిళలకు చేయూతనిచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ఈ టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రత చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరెసా ఫౌండేషన్ యాజమాన్యం చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఆరోగ్య రాణి, గిరి ప్రణీత్ రెడ్డి, డాక్టర్ అమితారెడ్డి, మాజీ ఎంపిటిసి రోజిలమ్మను లను అభినందిస్తూ మహిళలు ఈ సెంటర్ ని ఉపయోగించుకొని తగిన శిక్షణ పొంది ఆరు నెలల తర్వాత ఉచితంగా ఫౌండేషన్ వారి నుండి కుట్టు మిషన్ అందుకొని జీవనం సాగించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, డాక్టర్ మౌనిక రెడ్డి, పాలకొలను రామసుబ్బారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, రుద్రవరం ప్రసాద్, బాలుడు, తులసి సురేష్, మహబూబ్ పిరా తదితర వైఎస్ఆర్సిపి నాయకులు ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పథకాలను గడపగడపకు తీసుకెళ్దాం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఏకశిలా నగరం ఒంటిమిట్టలోని హరిత హోటల్ నందు బిజెపి మండల విస్తృత కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ విస్తృతస్థాయి మండల కార్యవర్గం శక్తి కేంద్ర ఇన్చార్జిలు నియమించుకొని కేంద్ర ప్రభుత్వం మరియు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అందరినీ భాగస్వామ్యం చేయాలని పథకం వచ్చిన వారికి ఇది కూటమిప్రవృతం పథకం అని చెప్పి రానివారికి వచ్చేటట్టు చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలో మీరందరూ భాగస్వామ్యం అయినందుకు గర్వించ దగ్గ విషయం ఆటో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రం 9 నెలల్లోనే కేంద్రం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని ముఖ్యంగా పోలవరానికి నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు అనేక జాతీయ రహదారులు కొత్త పరిశ్రమలు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడం జరిగిందని ఇలాగే రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందడానికి ఎక్కువ మంది యువతకు మహిళలకు ఉపాధి కల్పించడానికి అనేక రకాల కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది వాటన్నిటిని ప్రజలకు తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య బిజెపి నాయకులు గురూజీ వర్మ సుబ్బారెడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం ఎస్సి పాలెం లో టీడీపీ సభ్యత్వం కార్డులు వై. పాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్ చేతుల మీదుగా పలువురికి సోమవారం సభ్యత్వం కార్డులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కాల వ్యవధి రెండు సంవత్సరములు మాత్రమేనని సభ్యత్వం కార్డులు రికార్డ్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. కేవలం రూ.100 సభ్యత్వంతో టిడిపి కార్యకర్తలకు, రూ.5 లక్షల ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, ఎంపీటీసీ భూతపాటి అబ్రావతి, టీడీపీ నాయకులు రోషయ్య, జడి చిన్ని, భూతపాటి సామేలు, కాకర్ల రాములు, భూతపాటి పెద్ద సామేలు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు రోడ్డు లోఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి పిల్లలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఎన్డీఏ గవర్నమెంట్ అభివృద్ధి కొరకు 30 లక్షల రూపాయల్లో కేటాయించిన పనులను పరిశీలించి వారితో పాటు అల్పాహార ఇందులో పాల్గొని వారు తెలిపిన సమస్యల కోసం కంటిలోపం సమస్యలతో బాధపడుతున్నామని తెలుపుగా త్వరలో డాక్టర్లను తీసుకువచ్చి అన్ని రకాల పరీక్షలు చేయించి అవసరమైతే కంటి అద్దాలు మందులు ఇప్పిస్తామని వార్డెన్ బెల్లంకొండ లక్ష్మీ కి హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజిని మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి కృష్ణారావు మాజీ అసెంబ్లీ కన్వీనర్ఏం చిన్నయ్య పట్టణాధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు మద్దెల లక్ష్మి కామేశ్వరరావు బిజెపి మహిళ పట్టణ అధ్యక్షురాలు మిరియాలవాసవి ప్రియ డాక్టర్ కిరణ్ శివప్రసాద్ దేశ బోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### సిడిపిఓ సుశీల దేవి బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మార్కాపురం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ 01..03..25 నుండి 08..03..25 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాల్య వివాహాలు నిర్మూలించడం లో భాగంగా సంతకాల సేకరణలో భాగంగాసబ్ కలెక్టర్ వెంకట త్రినాథ్ చేత మొదటి సంతకం చేయడం జరిగింది. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆడబిడ్డ పేరు మీద మొక్కలు నాటడం క్యాండిల్ ర్యాలీ మరియు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిడిపిఓ డి సుశీల దేవి సూపర్వైజర్స్ బుజ్జి కె రవికుమారి కె రమ అంగన్వాడీ కార్యకర్తలు మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## 6న సామాజిక తనికి బహిరంగ సమావేశం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి ఈ నెల ఆరో తేదీన ఎంపీడీవో కార్యాలయావరణలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి గ్రామాలలో గత నెల 15వ తేదీ నుంచి ఈనెల 5వ తేదీ వరకు పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించామని, వీటన్నింటి నివేదికను ఆరో తేదీ ఉదయం 10 గంటలకు జరిగే మండల సామాజిక తనిఖీ సభలో వెల్లడిస్తామని ఆయన చెప్పారు. సమావేశానికి ఉపాధి, ఉపాధి అనుబంధ శాఖల సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఉపాధి కూలీలు తదితరులు హాజరుకావాలని ఆయన కోరారు

### డంపింగ్ యార్డుల పరిశీలన

పోరుమామిళ్ల: మండలంలోని ఆయా పంచాయతీలలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఎంపీడీవో రమణారెడ్డి సోమవారం పరిశీలించారు. కేంద్రాల నిర్వహణ, హరిత రాయబారుల చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరు చేయటం, వర్మి కంపోస్టు తయారీకి తీసుకున్న చర్యలను ఆయన పరిశీలించారు. ప్రతి పంచాయతీలో చెత్త సేకరణను చేపట్టి పంచాయతీ ఆదాయానికి కార్యదర్శులు కృషి చేయాలని ఆయన కోరారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాసరచన పోటీలు

### మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి : సిఐ నరసింహులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతోడీఎస్పీ మురళి నాయక్ పర్యవేక్షణలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వీక్లీ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాసరచన పోటీలను పులివెందుల అర్బన్ సిఐ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారికతకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు సూచనలు చేస్తూ మహిళలు నేడు ప్రతి రంగంలోనూ రాణిస్తున్నారని,ధైర్యంగా ఎలాంటి సమస్యలైనా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. మహిళలను ఎంతోమంది చిన్నచూపు చూస్తున్నారని, అయినా కూడా ధైర్యంగా ఇవాళ మహిళలు ప్రతి రంగంలోనూ రాణిస్తున్నారని ఆయన అన్నారు. ఎక్కడైనా మహిళలకు వేధింపులు ఎదురైనా ఇబ్బందులు ఏర్పడ్డదగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థానాలను సాధించుకోవాలి -సీఐ శ్రీహర్ష

ప్రజాభూమి, రాప్తాడు



ఇంజనీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి టెక్నాలజీని ఉపయోగించుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని స్థానిక శ్రీహర్ష విద్యార్థులకు సూచించారు . సోమవారం మండల పరిధిలోని ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాల లో మొదటి సంవత్సరం విద్యా ర్థులకు వారి తల్లిదండ్రులకు సమావేశ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ శ్రీహర్ష హాజరై మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు స్నేహ పూర్వకంగా మెలగాలని అప్పుడే పిల్లల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా బాగా చదువుకుని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడకుండా స్నేహపూర్వకంగా జూనియర్లతో మెల గాలని అన్నారు ర్యాగింగ్ భూతాన్ని పూర్తిగా అంతం చేయాలని సూచించారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న కళాశాల యాజమాన్యంతో చర్చించి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి రమాకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ,సిబ్బంది వెంకట శివారెడ్డి మధుసూదన్ రెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## విశ్వహిందూ పరిషత్ పదాధికారుల సమావేశం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విశ్వ హిందూ పరిషత్ సంస్థాగతమైన నిర్మాణంలో భాగంగా కేంద్ర కమిటీ సూచనల మేరకు క్షేత్ర, ప్రాంత పదాధికారులు, జిల్లా స్థాయి కార్యదర్శి, సహ కార్యదర్శులకు అభ్యాస వర్గ కార్యక్రమం సోమవారం జరిగింది. వీటితో పాటు విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర ,ప్రాంత విస్తృత స్థాయి సమావేశం నెల 1,2 వతేదీలలో నంద్యాల నగరంలో జరిగింది. ఈ సమావేశంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగారామకృష్ణ చౌదరి, నరేంద్రను జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి అనంతపురం జిల్లా భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గా నవీన్ కుమార్, అనంతపురం ఉమ్మడి జిల్లా (విభాగ్) భజరంగ్ దళ్ కన్వీనర్గా శ్రీ మురళీ మనోహర్ రెడ్డి, జిల్లా భజరంగ్ దళ్ కన్వీనర్ గా ప్రాంత కార్యదర్శి పర్రే కోటేశ్వరావు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మళ్ళ సత్యం జీ, భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ రవికుమార్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత ప్రచారక్ ఆదిత్య, రెండు ప్రాంతాల సంఘటనా మంత్రి శ్రీనివాస్ రెడ్డి, దక్షిణాంధ్ర ప్రాంత అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ప్రాంత భజరంగ్ దళ్ సంయోజక్ సందీప్, ప్రాంత విశేష సంపర్క ప్రముఖ్ తూముకుంట ప్రతాపరెడ్డి, తదితర ప్రాంత, విభాగ్, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## జాతికి అంకితం చేసిన వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు ఏంటి? తాటిపత్రి చంద్రశేఖర్ తీవ్రంగా వ్యాఖ్యలను ఖండించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. వెలుగొండ ప్రాజెక్టు పై ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలను బిజెపి మార్కాపురం పట్టణ.అధ్యక్షుడు.పాదర్తి.ఆంజనేయులు సోమవారం న ఒక ప్రకటనల తీవ్రంగా.ఖండించారు. ఈ సందర్భంగా పాదర్తి.ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసామని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రారంభించి జాతికి అంకితం చేశారని ఎద్దేవా చేశారు. పూర్తికాని ప్రాజెక్టును పూర్తి చేసామని,ఈ ప్రాంత రైతులను,ప్రజలను నిలువునా మోసం చేశారని తెలిపారు. అలాంటి ప్రాజెక్టుపై తక్కువ నిధులు కేటాయించారని ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుపై చిత్తశుద్ధితో 359 కోట్ల కేటాయించిందని తెలిపారు. నూటికి నూరు శాతం వెలిగొండ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మారుస్తామని తెలిపారు. బిజెపి మార్కాపురం పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులతో మరియు పట్టణ సెక్రటరీ గోళ్ళ సతీష్ కుమార్ కూడ ఉన్నారు.

## ప్రభుత్వ భూమిని స్వాదినం చేసుకున్న రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం, వేములకోట గ్రామం నందు తేది. 24.12.2024 న జరిగిన రెవిన్యూ సదస్సు కార్యక్రమం లో భాగంగా గ్రామస్తులు సర్వే నెంబర్ 982 నందు ఎ. 101.69 సెంట్లు వాగు పోరంబోకు భూమి కలదని అయితే సదరు వాగు ఆక్రమణ జరిగినదని, పశువులు కు మేత బీడుగా ఉపయోగపడేలా చేసి ఆక్రమణలు తొలగించమని అర్జీ ఇవ్వడం జరిగినది. మార్కాపురం తహశీల్దార్ కె.చిరంజీవి వాగు పోరంబోకు లోని సుమారు 32 ఎకరములు ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించి ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి చట్ట ప్రకారం తొలగించి ప్రభుత్వ స్వాదీనం చేసుకున్నారు. భూమి విలువ రూ. 3.20 కోట్లు ఉండును. వాగు పోరంబోకులోకి ఎవరైనా ప్రవేశించిన యెడల చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరిక బోర్డు ను ఏర్పాటు చేసినారు.

## జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి రథోత్సవం

### రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం వితరణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని దోర్నాల సెంటర్ దగ్గర రెడ్డి సంఘం ఆఫీస్ నందు మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆర్య వర్త డెవలపర్స్ ఆర్యవర్త డెవలపర్స్లెటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ 162 ఫ్లాట్స్ మంగళగిరి ఎన్నారై %×% హాస్పిటల్ దగ్గర సహకారంతోటి ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాగే అనేక కార్యక్రమాల తోటి రెడ్డి సంక్షేమ సేవా సంఘం ముందుకు తీసుకెళ్తా ఒక పది పదహైదు రోజుల్లో చలివేంద్రం కూడా ఏర్పాటు చేయబోతున్నాం ఎండాకాలంలో మార్కాపురం పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలందరికీ దాహార్తి తీర్చేందుకు మినరల్ వాటర్ తోటి ఒక చలివేంద్రం.ఏర్పాటుచేయబోతున్నము ఈరోజు కార్యక్రమం కు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తండ్రి కందుల నారాయణరెడ్డి మరియు శివాలయం. ఈవో చెన్నకేశవ రెడ్డిమాలపాటి వెంకట్ రెడ్డి రెడ్డి సంఘం టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి రామ్ రెడ్డి మండల అధ్యక్షుడు కుందూరు రమణారెడ్డి కర్ణ వెంకట నరసింహారెడ్డి, బట్టగిరి శివారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ఆర్ వి సుబ్బారెడ్డి, దొండెటి వెంకటేశ్వర్ రెడ్డి ,చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, ఏ హనుమారెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, చదలవాడ రామ్ రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, కుందూరు సుబ్బారెడ్డి, గోగిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

## గురయ్యను పరామర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం అగ్రహారం గ్రామంలోని. బిజెపి మండల ఉపాధ్యక్షుడు. కష్యం గురయ్య అనారోగ్యానికి గురై కడప హాస్పిటల్ నందు చికిత్స పొంది. ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు బిజెపి మండల అధ్యక్షుడు. నారిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి. బిజెపి మండల నాయకులు. వంకదారి జయరాం డి శ్రీనివాసులు రెడ్డి. పోకల బ్రహ్మయ్య. డి మోహన్ రెడ్డి. కందుకూరి చెన్నయ్య. అగ్రహారం గ్రామంలోని గురయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి. సమస్యలు తెలుసుకుని పార్టీ అండదండలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు

## శ్రీ చైతన్య హైస్కూల్ లో పోలిసు అధికారుల అవగాహన సదస్సు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ లో పోలిసు అధికారుల అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం వేంపల్లె సిఐ సురేష్ రెడ్డి, ఎస్సై తిరుపాల్ నాయక్ లు విధ్యార్థులను ప్రోత్సాహిస్తూ కీలక అంశాలపై ప్రసంగించారు. శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమన్నారు. విధ్యార్థులు భవిష్యత్ ని మెరుగు పరిచేందుకు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, గర్వించదగ మంచి ప్రవర్తనతో విజయాలు సొంతం చేసుకోవాలన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పరస్పర గౌరవంతో పాటు చదువుపై దృష్టి సారించి, గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ ఇచ్చిన మార్గదర్శకాలను పాటించి, సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని కోరారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ.

ప్రజాభూమి, రామచంద్రపురం.



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే 350 మంది విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) తన సొంత నిధులతో కొనుగోలు చేసిన ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్, స్కేల్ పరీక్షా సామాగ్రి ని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి,, మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, చేకూరి జనార్దన్ చౌదరి, స్థానిక టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి నాని అహర్నిషలకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేకూరి వెంకట ప్రసాద్, కోరా హరిప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, పంతుల వెంకటేష్ నాయుడు, ఆకా దేవరాజులు, బండి విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా గ్రావిల్ తరలిస్తే కఠిన చర్యలు:

ప్రజాభూమి, రామచంద్రపురం



ప్రభుత్వ భూములలో అక్రమంగా గ్రావిల్ తరలిస్తే అక్రమాలపై క్రిమినల్ చర్యలు తప్పవని తాసిల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ పోలీసులతో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. అక్రమంగా మట్టి తరలించే వాహనాలను సీజ్ చేయడంజరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, మైన్స్ అనుమతులతో నే గ్రావెల్ తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మీనారాయణ వీఆర్వోలు ,పోలీస్ శాఖ ,పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677